## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:291 శుక్రవారం మే 22, 2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


## కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత




- సీజేపీ ఎక్స్ ఖాతా భారత్‌లో నిలిపివేత
- వారం రోజుల్లోనే 2 లక్షల ఫాలోవర్లు
- ఇన్‌స్టాలో 14 మిలియన్లకు పైగా ఫాలోవర్స్
- బోస్టన్ యూనివర్సిటీ విద్యార్థి అభిజిత్ దీప్కే ప్రారంభం
- సీజేఐ వ్యాఖ్యల నేపథ్యంలో సటైరికల్ క్యాంపెయిన్
- సీజేపీ వెబ్‌సైట్ కూడా ప్రారంభం

2లో

## రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

## తప్పిన ప్రమాదం




- బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది
- ల్యాండింగ్ సమయంలో రన్‌వేను తాకిన విమానం తోక భాగం
- విమానంలో 186 మంది ప్రయాణికులు
- సురక్షితంగా ల్యాండ్ కావడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు
- తనిఖీల కోసం విమానాన్ని నిలిపివేసిన అధికారులు
- ఢిల్లీకి తిరుగు ప్రయాణం రద్దు

2లో

## వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ



ట్రస్ట్‌బోర్డు సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతున్న దేవాదాయశాఖ ఏసీ లలిత

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి ఓ భక్తుడు సమర్పించిన వజ్రసహిత సువర్ణ కిరీటం మాయంపై దేవాదాయశాఖ విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై దేవాదాయశాఖ అధికారులు స్పందించారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత ఆలయానికి చేరుకుని అర్చకుడి నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం ట్రస్ట్ కార్యాలయం తాళాలు, రికార్డులు అడిగారు. ట్రస్ట్‌లోని 31 మంది సభ్యులు అందుబాటులో లేమని ఫోన్‌లో సమాధానం ఇవ్వడంతో ఏసీ విస్మయం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

## బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి



2లో



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ.

## తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు




- తెలంగాణ రక్షణ సేన పార్టీపై అభ్యంతరాలకు ఈసీ అవకాశం
- జూన్ 1లోపు అభ్యంతరాలు పంపాలని సూచన
- కొత్త పార్టీ ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత
- పార్టీ వివరాలతో పత్రికల్లో బహిరంగ ప్రకటన
- బంజారాహిల్స్ చిరునామాగా నమోదు
- ఈసీ నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగింపు
- అభ్యంతరాలను ఈసీ కార్యదర్శికి పంపాలన్న సూచన

2లో

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి



- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

2లో

## నిప్పుల కుంపటిగా తెలుగు రాష్ట్రాలు..

### పిడుగురాళ్లలో 48 డిగ్రీలు



ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. జిల్లాల వారీగా నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు కింది పట్టికలో..

## హైదరాబాద్‌లో కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు మార్చాలి: వీహెచ్



హైదరాబాద్: నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కోరారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. "పలు ప్రాంతాల్లో నిజాం కాలంలో వేసిన విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయి. పాత వైర్ల వల్ల కొన్నిచోట్ల షార్ట్ సర్క్యూట్ జరుగుతోంది. ఇన్సూరెన్స్ లేని వాళ్లకు చాలా నష్టం కలుగుతోంది. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారు. దీంతో ప్రమాదాలు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చు. కొత్త వైర్లు వేసేలా భట్టి విక్రమార్క చర్యలు తీసుకోవాలి"అని కోరారు.

## విశాఖలో 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం: ఎంపీ శ్రీభరత్



దిల్లీ: విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జీవీఎంసీ ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్‌లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటిసరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టులు విశాఖపట్నం పట్టణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



దాతకు బాండును అందిస్తున్న ఈవో వి.త్రినాథరావు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గురువారం పోలవరం వాస్తవ్యులు యర్రా నరేష్ కుటుంబ సభ్యులు రూ.1,00,000 విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# మండల ప్రజలకు హెచ్చరిక



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 21/ జనసముద్రం న్యూస్:**

జిల్లాలో ఎండ తీవ్రత మరియు వడగాలులు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతానగరం మండల ప్రజలకు తహశీల్దార్ అంకం శ్రీనివాస్ ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థల హెచ్చరికల ప్రకారం ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో ఎవరూ బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలను వెంటబెట్టుకుని మధ్యాహ్న సమయాల్లో ప్రయాణాలు చేయవద్దని స్పష్టం చేశారు.

# రాయల్ టీ పాయింట్ లో ఘనంగా అంతర్జాతీయ టీ దినోత్సవ వేడుక






**మొగల్తూరు మే 21 జన సముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

మొగల్తూరు 216 జాతీయ రహదారి ఎస్సార్ బంకు వద్ద గల రాయల్ టీ పాయింట్ అధినేత సతీష్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అంతర్జాతీయ "టీ"దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నిద్రలేస్తే టీ తాగాలి. నిద్ర వస్తే టీ తాగాలి అని టి యొక్క అవశ్యకతను వినియోగదారులకు విశదీకరించారు. మత్తుగా ఉంది అంటే టీ తాగాలని ఏదైనా మొదలుపెట్టే కార్యక్రమం ముందు టీ తాగాలని అన్నారు. కొంతమందికి టైం తో సంబంధం లేనిది టీ అన్నారు. పరిచయాలు పెంచేది టీ పంచాయతీ లకి కావలసినది తీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు పెద్దపాటి వర్మ, ముక్కు వెంకన్న, లక్కు బాలాజీ, సాధనాల వెంకటరత్నం తదితరులు రాయల్ టీ పాయింట్ అధినేత సతీష్ కు అంతర్జాతీయ టీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రక్తదానం చేసిన డీఎస్పీ, తహసీల్దార్

తెనాలి కొత్తపేట: రక్త నిల్వలు తగ్గిన తెనాలి జిల్లా ఆసుపత్రిలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు గురువారం అధిక సంఖ్యలో దాతలు రక్తదానం చేశారు. డీఎస్పీ జనార్ధన్‌రావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, కమిషనర్ రామ్ అప్పలనాయుడు రక్తదానం చేశారు.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమిక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమిక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమిక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷-దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో

సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమిక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.

అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

**ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి**

**డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి**

**త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం**

**ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు**

**'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

:'పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం' అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷-లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్తుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్దేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. 'మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు' అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరఫున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు.

# కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపివేశారు. అనధికారిక పొలిటికల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన వారం రోజుల్లోనే తమ 'ఎక్స్' ఖాతాను నిలిపివేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తెలిపారు. ఎక్స్ ఖాతా నిలిపివేసే సమయానికి ఆ ఖాతాకు దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మరోవైపు, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సీజేపీకి చెందిన ఇన్‌స్టా ఖాతాను 14 మిలియన్ల మందికి పైగా ఫాలో అవుతుండటం గమనార్హం. సీజేపీ పేరిట వెబ్‌సైట్ కూడా ప్రారంభించారు. కొంత మందిని బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలోనే సటైరికల్‌గా కాక్రోచ్ జనతా పార్టీ అనే వేదిక పుట్టుకొచ్చింది. ఈ ఆన్‌లైన్ ప్రచార కార్యక్రమాన్ని అభిజీత్ దీప్కే అనే యువకుడు ప్రారంభించారు. అమెరికాలో బోస్టన్ యూనివర్సిటీలో ఇటీవలే పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఈ పార్టీలో చేరేందుకు కావాల్సిన అర్హతలు, మ్యానిఫెస్టో, విజన్‌ను తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అయితే తన వ్యాఖ్యలను మీడియాలోని కొన్ని వర్గాలు వక్రీకరించాయంటూ సీజేఐ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

**కాక్రోచ్ ఈజ్ బ్యాక్..**

కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాను నిలిపివేసిన వెంటనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ మరో కొత్త ఖాతాను క్రియేట్ చేసింది. "నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. దాంతో ఇలాంటిది ఏదో ఉంటుందని ఊహించాం. ఇప్పుడు మేం 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఎక్స్ ఖాతాను ప్రారంభించాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకుంటాం" అని సీజేపీ అభిజీత్ వెల్లడించారు. ఈ ఖాతాను క్రియేట్ చేసిన గంటలోపే 16వేలమందికిపైగా ఫాలో అవుతున్నారు.

# రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

మొదటిపేజీ తరువాయి

ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. దిల్లీ నుంచి వచ్చిన విమానం బెంగళూరు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా దాని తోక భాగం రన్‌వేను తాకింది. అయితే, సురక్షితంగా ల్యాండ్ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 186 మంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో విమానాన్ని తనిఖీల నిమిత్తం నిలిపివేశారని అధికారులు తెలిపారు. ఈ కారణంగా దిల్లీకి ఆ విమాన తిరుగు ప్రయాణం రద్దయిందని చెప్పారు.ఎయిరిండియా విమానయాన సంస్థ ఈ ఘటనను ధ్రువీకరించింది. దీనిపై దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపింది. ఈ ఘటనతో ప్రభావితమైన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. బెంగళూరులోని తమ బృందాలు అవసరమైన సాయాన్ని అందిస్తున్నాయని పేర్కొంది. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని.. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే అత్యంత ప్రాధాన్య అంశమని తెలిపింది.

**కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత**

"ఎయిరిండియా విమానం ల్యాండింగ్‌కు సమీపిస్తున్న సమయంలో.. అప్పుడే ఓ బోయింగ్ 747 విమానం టేకాఫ్ తీసుకుంది. ఆ బోయింగ్ విమానం ఇంజిన్ల ధాటికి అక్కడ విండ్ టర్బులెన్స్ ఏర్పడింది. దీంతో విమానం ల్యాండింగ్ విషయంలో సమస్య ఉత్పన్నమైంది" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ

మొదటిపేజీ తరువాయి

దాత కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఇవాళ మధ్యాహ్నంలోపు విచారణ నివేదిక అందించాల్సి ఉండటంతో .. అసిస్టెంట్ కమిషనర్ లలిత దేవస్థానంలోనే వేచి ఉన్నారు. ఆలయ కమిటీ.. దేవాదాయ శాఖ పరిధిలో లేకపోవడంతో ట్రస్టు బోర్డుపై చర్యలు తీసుకోలేకపోతున్నామని ఏసీ తెలిపారు. ఈ వ్యవహారం ముదరడంతో బంగారం తాకట్టు వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన ఖాతాలోకి తాకట్టు డబ్బులు పంపితేనే.. ఊర్లోకి వస్తానంటూ మధ్యవర్తుల ద్వారా ట్రస్టుబోర్డుకి సమాచారం అందించారు.

**కిరీటం మాయం.. వెలుగులోకి ఇలా..**

గుడివాడలోని ఆర్యవైశ్య కల్యాణ మండపానికి చెందిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి 2025 జనవరిలో మాటూరి సుబ్బారావు రూ.70లక్షల విలువైన వజ్రాలు పొదిగిన 461 గ్రాముల బంగారు కిరీటాన్ని బహూకరించారు. సుబ్బారావు ఇటీవల ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోగా కిరీటం కనిపించలేదు. ఆలయ కమిటీ నేతల్ని అడిగితే బ్యాంకు లాకరులో ఉందని చెప్పారు. మరోసారి ఆలయానికి వెళ్లి.. 'ఓసారి కిరీటాన్ని అలంకరించండి. 81 ఏళ్ల వయసు గలవాడిని, కిరీటంతో స్వామిని చూడాలని ఆశగా ఉంది' అని కోరితే.. మళ్లీ వేరే బ్యాంకు లాకరులో ఉందన్నారు. దీంతో సుబ్బారావు ఆరా తీయగా.. కల్యాణ మండపం ఆధునికీకరణకు కిరీటాన్ని కుదువ పెట్టినట్లు తెలిసి హతాశుడయ్యారు.

# బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు హైకోర్టు అనుమతించింది. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈనెల 15న వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. 16న భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు ఆయన తరఫున న్యాయవాది అనుమతి కోరారు. న్యాయవాది విజ్ఞప్తి మేరకు హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు

మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 1వ తేదీలోపు చెప్పుకోవచ్చని కేంద్ర ఎన్నికలసంఘం పేర్కొంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కొత్త పార్టీ ఏర్పాటు గురించి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే 1వ తేదీన ది ఎకో ఆఫ్ ఇండియా పత్రికలో ఇంగ్లిష్‌లో, మే 3న ఆజ్ అన్న హిందీపత్రికలో బహిరంగ ప్రకటన ఇచ్చారు. అందులో పార్టీ చిరునామా, ప్రెసిడెంట్ (కల్వకుంట్లకవిత) వైస్‌ప్రెసిడెంట్ (రూప్‌సింగ్ లఖావత్), జనరల్ సెక్రెటరీ (దేవనపల్లి రామయగారి అనిల్‌కుమార్), ట్రెజరర్ (అరుణ్‌కుమార్), జాయింట్ ట్రెజరర్ (పొనుగోటి పవన్‌కుమార్)ల పేర్లు ఇచ్చారు. బంజారాహిల్స్ రోడ్డు నెం.14, సర్వే నెంబర్ 129/54లోని 8-2-316/హెచ్ ఇంటినెంబర్‌ను చిరునామాగా పేర్కొన్నారు. ఈ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలుంటే కారణాలతో సహా కేంద్ర ఎన్నికలసంఘం కార్యదర్శి (రాజకీయపార్టీల వ్యవహారాలు)కి 30రోజుల్లోపు పంపాలని ఈ ప్రకటనలో పిలుపునిచ్చారు. దీని ప్రకారం జూన్ 1వరకు అభ్యంతరాలు పంపుకోవడానికి వీలున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం తెలిపింది.

# ఎల్కతుర్తిలో ఘనంగా మాజీ ప్రధానికి నివాళులు : రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

- రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి
- ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం
- రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం : గొర్రె మహేందర్

**ఎల్కతుర్తి, మే 21 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు మీ గొర్రె మహేందర్ మాట్లాడుతూ దేశ ఆధునికీకరణలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంలో, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, డైరెక్టర్ బచ్చు బాబురావు, మండల కాంగ్రెస్ యూత్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు స్వరూప వెంకటేష్, డాక్టర్ బొల్లెపోగు రమేష్, ప్రెసిడెంట్ అంబాల శ్రీకాంత్, బక్కి మంద సుమన్, ఉపసర్పంచ్ మేకల బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు.

# పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.21**

మహబూబాబాద్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని దీప్తి హాస్పిటల్, పొనుగోటి హాస్పిటల్, వెన్నెల హాస్పిటల్, వీరభద్ర హాస్పిటల్స్ ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ప్రయోజనార్థం ప్రతి సేవకు సంబంధించిన రుసుములు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను స్థానిక భాషతో పాటు ఆంగ్ల భాషలో కూడా స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బయోమెడికల్, పొల్యూషన్, బి తదితర అవసరమైన లైసెన్సులను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని తెలిపారు.

అంతేకాకుండా కన్సల్టెంట్ వైద్యుల జాబితాను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలని అగ్నిమాపక శాఖ





(112), పోలీస్ (100), అత్యవసర సేవలు (108) వంటి అత్యవసర మొబైల్ నంబర్లను సంస్థ ప్రాంగణంలో ప్రదర్శించాలని, సూచనల కోసం అవసరమైన సైన్ బోర్డులను ప్రదర్శించాలని, రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించనట్లయితే ఏ సమయంలోనైనా రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని అన్నారు.

స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ - ఎఫ్ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం- ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' మరియు ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. అలాగే ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని పేరుకొన్నారు.

ఈ కార్యక్రమం లో ఇన్ చార్జ్ పి ఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

- భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ - తుంగతుర్తి రవి
- రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్,మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు,మహిళా నాయకులు,యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ. నేడు మనం వాడుతున్న టెలికాం,సమాచార సాంకేతిక విప్లవానికి (ఐటీ రెవల్యూషన్) ఆయనే పునాది వేశారని,?పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి,గ్రామాలకు నేరుగా నిధులు అందేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ దేనని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను,ఆయన దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు దేశాభివృద్ధికి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద,వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో జంగచారి,భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,కవిడె కుమార్,మోహన్ కుమార్,అడ్వకేట్ నాగరాజు, మహ్మద్ మజర్,బర్రె నాగరాజు, సోమయ్య,శరత్ గౌడ్,కపిల్,మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గా,పరమేశ్వరి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# లక్ష మాటలకి.. ఒక టీ కప్పు శ్రీకారం..

**--ఎస్. వి.రమణాచార్య**

**---నేడు అంతర్జాతీయ టీ దినోత్సవం**

**జన సముద్రం న్యూస్, కోహెడ, మే 21: (కోహెడ ప్రసాదరావు)**

"ఒక కప్పు టీ... లక్ష మాటలకి శ్రీకారం" గా అభివర్ణించారు కవి, సీనియర్ పాత్రికేయుడు ఎస్. వి. రమణాచార్య. గురువారం అంతర్జాతీయ టి దినోత్సవాన్ని పురస్కరించుకొని టీ త్రాగటం వల్ల రుచిని ఆస్వాదించడమే గాక మానవ సంబంధాలను అత్యంత బలంగా పెంపొందించేదిగా ఉంటుందనేది నిత్యం సమాజంలో గమనిస్తున్న దేనని చెప్పారు. ప్రస్తుతం అంతర్జాతీయ టీ దినోత్సవం సందర్భంగా చాయ్ గురించి ఆయన మాటల్లో..

ఉదయం కళ్లుతెరిచిన క్షణం నుంచి రాత్రి అలసట దిగే వరకూ మన జీవిత ప్రయాణంలో టీ ఓ నిశ్శబ్ద



సహచరిలా మారిపోయింది.

"టీ తాగని వాడు పోతు... టీ గై పుట్టును" అని కవి చమత్కరించినా, ఆ మాటల్లోనూ ఒక యథార్థం దాగి ఉందని అన్నారు. చిన్న సమావేశం కావచ్చు... పెద్ద నిర్ణయం కావచ్చు... స్నేహితుల సరదా కబుర్లు కావచ్చు... ఒంటరి మనసుకు ఓదార్పు కావచ్చు... ముందుగా గుర్తొచ్చేది ఆ చిన్న కప్పు టీనే. ఉదయం లేచిందే తడవుగా కుటుంబంలో పలకరించేది.. ఆ టీకప్పు యే

"ఇదియేమి వింత భగవంతా... వట్టి చా నీళ్లకే మరిగిరంతా" అన్నట్టుగా, ఈ సాధారణ పానీయం ఇప్పుడు భావోద్వేగాలకు, బంధాలకు, సంభాషణలకు చిరునామాగా మారింది.

అందుకే నేటి అంతర్జాతీయ టీ దినోత్సవం సందర్భంగా... కేవలం రుచిని కాదు, మనిషి జీవితంలో టీ కలిపిన అనుబంధాలను కూడా ఒకసారి ఆస్వాదించాల్సిన సమయం ఇది. చక్కనైన బంధాలకు కావాల్సింది చిక్కనైన టీ ఏ కదా"టీ"

అద్భుతమయ పానీయము
అందరికిల చక్కనైనట్టి చిక్కని
చుక్క చాలు
మదిని దోచే 'టి' తేనీరు
మంచి కిక్కు
సురలకైన దొరకనట్టి
సుమధురమ్ము!

# బీబీనగర్ లో పర్యటించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

- సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండలం కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరియు లెప్రసీ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన రోడ్డు మార్గాలను గురువారం రోజున బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మరియు సంబంధిత అధికారులు



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు కాలనీని సందర్శించి,నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. ప్రధానంగా లెప్రసీ కాలనీ వాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్య సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు సమస్య వెంటనే పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ లక్క అలివేలు,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో శ్యామ్ సుందర్ రెడ్డి,ఎంఈఓ సురేశ్ రెడ్డి,పీఆర్ ఏఈ రాకేష్,హౌసింగ్ ఏఈ గీత,బీబీనగర్ సెకెటరీ జాకిరుద్దీన్,ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి,వార్డ్ సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్,ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 21**





మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వ్ ( ఏ ఆర్ ) సిబ్బందితో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు సోములు, భాస్కర్, అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు,ఏఆర్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీ బందోబస్తు విధులు, ఎన్నికల డ్యూటీలు, ప్రజా భద్రత విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగల సమయంలో నిర్వహించే బందోబస్తు వంటి కీలక బాధ్యతలను ఏఆర్ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. ఇదే క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు కొనసాగించాలని సూచించారు.

పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా ప్రతి పోలీస్ సిబ్బంది నిజాయితీతో పనిచేయాలని, శాఖలో అవినీతికి ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా రాజీ ఉండదని హెచ్చరించారు.

రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్,ఐపీఎస్ మార్గదర్శకాల మేరకు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాలకు సంబంధించిన అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని సూచించారు. సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. వేసవి కాలంలో విధులు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు.

ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొంటూ, శాఖ ప్రతిష్టను పెంచే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ఎల్లపుడు రైతుల పక్షాన - భారతీయ జనతా పార్టీ

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్కేసర్:- రైతులు పండించిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని బిజెపి నాయకులు తెలియజేశారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో చర్చించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్మిడి శోభరెడ్డి,ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్,యువమోర్చ నాయకులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,సురువు అనిల్



గౌడ్,కిసాన్ మోర్చ నాయకులు కట్ట మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు కొమ్మిడి దామోదర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,బూత్ అధ్యక్షులు చలపతి రావు,మమత శర్మ,భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన బీజేపీ కుటుంబ సభ్యులు,రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ లోని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరరత్న,భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ డివిజన్ లోని డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఘన నివాళి అర్పించిన డిసిసి అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,డిసిసి కార్యదర్శి మామిండ్ల ముత్యాల్ యాదవ్.అదేవిధంగా గవర్నమెంట్ కమ్యూనిటీ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ప్ర.కార్యదర్శి ఇటికల కృష్ణ రెడ్డి,ఘట్కేసర్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్,మత్స్య శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,ఎఫ్ఎస్సిఎస్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్



రెడ్డి,డీసీసీ మాజీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,సీనియర్ నాయకులు కావాడి మాధవరెడ్డి,డొంకెని శంకర్ గౌడ్,బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్,ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్ నానవత్,సీనియర్ నాయకులు కె.నర్సింగ్ రావ్,బొక్క సత్తి రెడ్డి,ఓర్సు విజయ్,గాయరు విశ్వనాథ్,మల్లేష్ యాదవ్,కట్ట సుధాకర్ రెడ్డి,నరసింహా,బొక్క నరసింహా రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 21**

మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ మరియు మదర్ థెరిస్సా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఐపీఎస్ ప్రారంభించారు. పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ సిగ్నల్ వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద వాహనాలను ఆపడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్ ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



భువనగిరి మండల పరిధిలోని సిరివెణికుంట గ్రామంలో సర్వీస్ వైరు తెగి పడడంతో రైతు పడాల సత్యనారాయణకు చెందిన గేదె మృతి చెందింది. సర్వీస్ వైరు ప్రమాదకరంగా ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేశారు.

# నూతన విబిజీ రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలి
- 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలి
- రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దుచేయాలి
- కొండమడుగు నర్సింహ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**




వలిగొండ:-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజు కూలి 600 రూపాయలు పెంచాలని,రెండుసార్లు ఫోటో తీసే విధానంను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న పని ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా 2005లో పార్లమెంట్లో చట్టం చేసి 2006 నుండి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులోకి వచ్చిందన్నారు.నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా బడ్జెట్ లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ క్రమక్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేసిందని,అందులో భాగంగానే ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మారుస్తూ విబిజి రాంజీ చట్టాన్ని తీసుకొస్తుందన్నారు.ఈ నూతన చట్టంలో ఉపాధి హామీ కూలీలను క్రమంగా పనులకు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 40% వాటాను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలని కుట్రపూరితమైన విధానాన్ని తీసుకొచ్చింది.ఈ విధానంతో రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు చెల్లించని పక్షంలో కూలీలకు పనులు దొరికే పరిస్థితులు లేకుండా చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు పని ప్రదేశంలో ఉదయం ఒకసారి,మరో నాలుగు గంటల తర్వాత రెండవ సారి ఫోటో తీసే విధానాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు ఈ పని పట్ల అపహస్యం కలిగించే విధంగా బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.నూతన విబిజి రామ్ జి చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని,బడ్జెట్ లో కేటాయింపులు సక్రమంగా విడుదల చేయాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలను కల్పిస్తూ రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలని,పనిముట్లు గడ్డపార,పార,తట్ట,గొడ్డలిని కూలీలందరికీ ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు వెంటనే అమలు పరచాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విబిజీ రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శులు భీమనబోయిన జంగయ్య,మద్దెల శంకరయ్య,మండల నాయకులు జక్కల అంజయ్య, చేగురి నర్సింహ, యాదమ్మ, సుగుణమ్మ, మణెమ్మ, చంద్రయ్య ,అనంత లక్ష్మీ,రాధమ్మ, ఎల్లమ్మ,బుచ్చమ్మ, కళమ్మ, అండాలు, లక్ష్మమ్మ,పద్మ,భారతమ్మ, సైదాబీ, మూర్తజా, షబానా,లతీపీ,అనురాధ,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 21, 2026:**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైతులకు చేస్తున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలను నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వివరాలు రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఆ దిశగా పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 21, 2026:**




వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల వాసవి రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారుఅనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. నిల్వ చేసిన ధాన్యాన్ని తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 21**



ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ – జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

కొనుగోలు కేంద్రంలో తనిఖీ

తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు.

పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి సాయి కన్వెన్షన్ హాల్ లో భువనగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ తుక్కపురం గ్రామశాఖ అధ్యక్షులు రాసాల రజిత శేఖర్ యాదవ్ కుమార్తె అకీరా యాదవ్,ఆయన్ష్ యాదవ్ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి.వారితోపాటు పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,డైరెక్టర్ సురేందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాదారం రాంకుమార్,మహేందర్,పుట్ట వీరేశం,దండాబోయిన బాలరాజు యాదవ్,వల్లపు విజయ్,పల్లెపాటి రవికుమార్,దోసపాటి హరీష్,మోతె మనోహర్,మనోజ్,గణేష్,పాదరాజు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్‌గా రావులపల్లి నియామకం

**జనసముద్రం న్యూస్ మే 21 జిల్లా స్టాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా సీనియర్ లీడర్ రావులపల్లి. రాంప్రసాద్ నియమితులయ్యారు. సభ్యత్వ నమోదు బాధ్యతలు స్వీకరించిన రావులపల్లి. రాంప్రసాద్ను పార్టీ నేతలు అభినందించారు

రావులపల్లి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రానున్న శాసనసభ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తన విజయపరంపర కొనసాగిస్తుందని పార్టీ క్యాడర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# రోటి గూడ కాంగ్రెస్ ఆధ్వర్యంలోరాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళ్లు

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కంద్లే శ్రవణ్ కుమార్**



మే 21 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని రోటి గూడలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర నందు నాయక్ ,నాయకుల ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు జన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అంబెడ్కర్ విగ్రహం వద్ద ఘన నివాళ్లు అర్పించిన రొటీగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం లో రొటీగూడ బూత్ అధ్యక్షుడు సీనియర్ నాయకులు మొలంగిరి చంద్రయ్య ,ఉప సర్పంచ్, గాజుల సత్తయ్య ,మాజీ సర్పంచ్ మల్కా లక్ష్మణ్ ,మాజీ ఉప సర్పంచ్ భారతపు సత్యనారాయణ,వార్డు మెంబర్ సిలివేరు సత్తయ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 21, 2026 : మంచిర్యాల**



జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి కేటాయించబడిన గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారంలోని వరలక్ష్మి, జయలక్ష్మి రైస్ మిల్లులు, సుముఖ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జైపూర్ మండల తహసిల్దార్ వనజా రెడ్డి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులకు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేత

- 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా దేవయ్య కుటుంబానికి అందజేత

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 21**




జిల్లా ఎస్పి కార్యాలయంలోని డిసిర్బీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య యాక్సిస్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంట్లాల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగాదేవయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని,దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ లో నాగేంద్రచారి వెంకటేశ్వర్లు, ఆర్.ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ రక్షణ సేన జెండా గద్దె నిర్మాణానికి వినతి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 21**



వేములవాడతెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వర్ధ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణంలో జెండా గద్దె నిర్మాణ మంజూరు కోసం మున్సిపల్ సూపర్వైజర్ సంపత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా జెండా పండుగ ఇన్‌చార్జ్ అబ్దుల్ మజీద్ పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు నూనె మల్లేష్ యాదవ్, తోట కనకయ్య, కదిరి భాస్కర్ గౌడ్, ఒరుసు అశోక్, సయ్యద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు

# వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**•సర్పంచ్ మునగపాటి నవీన్.**

**మహేశ్వరం, మే 21, జన సముద్రం న్యూస్:**

వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో ఐకెపి, వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేస్తున్న ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తో కలిసి ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. వివోఏల గౌరవ వేతనం ఉద్యోగ భద్రత పనిభారం తగ్గించాలని అన్నారు.



వివోఏల కనీస వేతనం 20 వేలు పెంచాలని అన్నారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలని కోరారు. వివోఏ లకు సిసి పదోన్నతి కల్పించాలన్నారు. 20 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని తెలిపారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ నాయకులు రాఘవేందర్, రాజు, వివోఏల సంఘం అధ్యక్షురాలు పద్మ, వివిధ గ్రామాల వివో ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**-ముగిసిన ఐదు రోజుల పెద్దమ్మ జాతర**

**- పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలు**

**జనసముద్రం న్యూస్ కోహెడ మే 21: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర గురువారం ఘనంగాను వైభవంగాను నిర్వహించారు. పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణం జరిగి ఐదు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా పంచమ వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈనెల 17వ తేదీ పోచమ్మ తల్లి బోనాలతో ఉత్సవాలు ఆరంభమయ్యాయి. 18వ తేదీ సోమవారం రోజున ఆలయంలో గణపతి పూజ పుణ్యాహవాచనం పెద్దమ్మ పెద్దిరాజు విగ్రహాలకు పంచామృత అభిషేకములు బంటి వేదోక్త పూజలను ఘనంగాను వైభవంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఎల్లమ్మ తల్లి బోనాలు బుధవారం గంగమ్మ తల్లి



బోనాలు పూర్తి చేసుకున్న తర్వాత గురువారం రోజున పెద్దమ్మతల్లి బోనాల జాతర అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కుల పెద్ద ఎడ్ల రాజేందర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కుల బాంధవులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సుమారు 150 ముదిరాజు కుటుంబ సభ్యులు వారి బంధువులతో పండుగ వాతావరణాన్ని మురిపించింది. ఈ కోవలో గురువారం ఉత్సవాల చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో మహిళలు అలంకృత భవనాలను తలపై పెట్టు కొని వెళు ‿ండగా ముందు వరసలో కాకి పడగ గా పిలవబడే ముదిరాజ్ కులంలోని మరొక తెగకు చెందిన వారు వివిధ దేవతా వేషధారణలతో సంప్రదాయ నృత్యంతో



ఊరేగింపులో పాల్గొనడం ఆకట్టుకుంది. డప్పు చప్పులతో గ్రామం వీధుల గుండా ఊరేగింపుగా వెళుతున్న ఈ దృశ్యాలను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. ముదిరాజ్ కుటుంబాల్లో ఉత్సవాల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దమ్మ తల్లి కృపాకటాక్షాల వల్ల తమ కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ అలాగే గ్రామం, రాష్ట్రం, దేశం సమృద్ధిగా పాడిపంటలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ ఉత్సవాలను నిర్వహించినట్లు కుల పెద్ద రాజేందర్ తెలిపారు.

# జూన్3 న ఆదివాసీల పోరు కేక బహిరంగ సభ

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం. మే 21.**

జూన్ 3న పాకాల కొత్తగూడా లో నిర్వహించనున్న ఆదివాసీల పోరు కేక భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గంగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల గౌరవ సర్పంచులతో కలిసి సభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు అస్తిత్వ పరిరక్షణ రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ మహాసభకు ప్రతి ఆదివాసి పెద్ద ఎత్తున హాజరై సభను



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజా నర్సింగరావు జిల్లా కార్యదర్శి కల్తి శేఖర్ గంగారం మండల తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ వైస్ ప్రెసిడెంట్ మునేష్ ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేశ్వరరావు ఎల్లయ్య సర్పంచులు గంగారం సర్పంచ్ జజ్జరి రాము.. పందెం సర్పంచు బచ్చుల లక్ష్మణరావు. బావురుకొండ సర్పంచ్ ముడిగా వీరభద్ర.. స్వరూప సంధ్యారాణి పార్వతమ్మ కోమట్లగూడెం సర్పంచ్ గుంట రామారావు. మడ గూడెం సర్పంచ్ ఈసం సురేష్ సుధాకర్ కృష్ణారావు. తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన లచ్చన్ ఎల్లాపూర్ సర్పంచ్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కండ్లే శ్రవణ్ కుమార్**

ఖానాపూర్ నియోజకవర్గం, కడెం మండలం, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో మహాత్మ గాంధీ నేషనల్ రాహుల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం ఆధ్వర్యంలో చేపట్టిన ఏరువాక మన ఊరు మన పంట చేలు కెనాల్ పూడికతీత పనులను గురువారం గ్రామ సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని సాగునీటి వనరులను మెరుగుపరచడం, రైతులకు నీటి సరఫరా సక్రమంగా అందేలా చేయడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఓ జయదేవ్, కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న



మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికులు తప్పనిసరిగా ఉదయం వేళల్లోనే పనులు నిర్వహించాలని సూచించారు. అలాగే వడదెబ్బ బారిన పడకుండా తరచూ నీరు తాగడం, తలకు గుడ్డలు కట్టుకోవడం వంటి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, కాలువల పూడికతీత పనుల ద్వారా సాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు రైతులకు మేలు జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ గణేష్, ఎఫ్ఏ కమలాకర్, ఉప సర్పంచ్ లక్ష్మి ఆనంద్, వీఓ అధ్యక్షురాలు సుమతి, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కంచరగుంటలో సంఘగ్రస్తులకు మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**జనసముద్రం న్యూస్పల్నాడు జిల్లా ప్రతినిధి మే 21**

దుర్గి మండలంలోని కంచరగుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఒక కుటుంబానికి బాల్కంగా నిలబడే రవి అనే వ్యక్తి గత పది ఐదో రోజులకు ముందు కరెంట్ షాక్ వల్ల తీవ్ర బాధల్ని అనుభవించాడు. తీవ్ర ఇబ్బందితో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులకు సహకారంతో ఆయన ఆరోగ్యం కొంతమేరగా మెరుగైంది. అయితే కుటుంబంలోని ప్రధాన ఆదాయవంతుడు అయిన రవి అనుకోని ప్రమాదం కారణంగా పనిచేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ ఆర్థిక పరస్థితి తీవ్రంగా ప్రభావితమైంది.

ఈ పరిస్థితిని చూసి మండవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు సానుభూతితో స్పందించి, మే 20 బుధవారం



నాడు సాయంత్రం సంస్థ అధినేత మండవ రవి మరియు వారి సహాయ బృందం సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే కార్యక్రమంలో అదే కాలనీకి చెందిన మరో యువకుడికి 28 ఏళ్ల వారు, కాళు మరియు చేయులు నిర్వ్యవస్థితితో గత రెండు సంవత్సరాలుగా గట్టిగా ఇబ్బందులు భరిస్తుంటే వారి చికిత్స, రోజురోజుకు అవసరాల కోసం 25,000 రూపాయల సాయం కూడా మండవ చారిటబుల్ ట్రస్ట్ అందించింది.

మండవ రవి మాట్లాడుతూ, ఎవరైనా ఆరోగ్య సంబంధమైన లేదా ఇతర అవసరాలతో బాధపడితే వెంటనే ప్రత్యక్షంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, తమ సహాయబృందం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. ఆయన మరో మాటల్లో చెప్పారు .మండవ చారిటబుల్ ట్రస్ట్ అనేది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలకి ఆశ దీపమవడం లక్ష్యం. తల్లిదండ్రులు లేని, మంచి చదువుకునే ప్రతిభ ఉన్నా ఆర్థిక కారణాలతో చదువు నిలిపివేసుకున్న విద్యార్థులకు ట్రస్ట్ మద్దతుగా నిలబడతుందని, ముఖ్యంగా ఆర్థిక సంబంధ సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు మనోధైర్యాన్ని నింపగలదనే భావనతో పనిచేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ కాలనీ నివాసులు, ముటుకూరు, కంచరగుంట గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కాలువ పూడిక తీత పనులు

**నరసాపురం మే 21 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం రస్తుంబాధ వంతెన నుంచి రైతులకు సాగునీటి సరఫరా సక్రమంగా అందించేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు పనులను అధికారులు ప్రారంభించారు. పూడికతో నిండిపోయిన కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ తో సంబంధిత శాఖ ఆధ్వర్యంలో పూడిక తీత పనులు చేపట్టారు.



కాలువలో పేరుకుపోయిన మట్టి, చెత్తను యంత్రాల సహాయంతో తొలగిస్తూ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పూడిక తొలగింపు పూర్తయితే సాగునీరు చివరి ఆయకట్టుకు సైతం సక్రమంగా చేరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 21**

ఎల్లారెడ్డిపేట

భారత మాజీ ప్రధాని దివంగత నేత శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమం ఎల్లారెడ్డిపేటమండలంరాచర్ల గొల్లపల్లి గ్రామ బస్టాండ్ లోఘనంగా నిర్వహించబడింది రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్ గారి ఆధ్వర్యంలో ఈ వర్ధంతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ముఖ్య విశేషాలు ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు దేశ సాంకేతిక రంగానికి యువతకు రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు



స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముశికం దత్తాద్రి గౌడ్ చేపూరి రాజేశం గుప్తా ముద్రకోలా సాయి ప్రేమ్ గుర్రాల రాజు రెడ్డి జనార్దన్ చల్ల పద్మ రెడ్డి అందె బాబయ్య దాసరి శ్రీనివాస్ వార్డ్ సభ్యులు అందె చెంద్రం గుర్రాల సత్తిరెడ్డి . బండి పరశు రాములు. సత్తిరెడ్డి. లక్ష్మణ. జనార్ధన.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మే 21**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంకె మల్లేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు సందేల నరేష్ తండ్రి నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి సర్పంచ్ జంకె మధు మాజీ సర్పంచ్ జంకె విజయ శ్రీనివాస్ రెడ్డి సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం నాయకులు పసుల అంజిబాబు సామ లచ్చిరెడ్డి మెరుపుల కార్తీక్ రెడ్డి జంకె ప్రశాంత్ రెడ్డి సుద్దాల శ్రీనివాస్ సందేల సత్తయ్య పసునూరి శ్రీనివాస్ ఆడెపు రాకేష్ ఎల్లల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు, అమాలీలకు అండగా ఉపసర్పంచ్: కోటగడ్డ ఐకెపి సెంటర్ లో చల్లని తాగునీటి సరఫరా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 21**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం

కోటగడ్డ: తీవ్రమైన ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, కోటగడ్డ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, అమాలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కోటగడ్డ ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ మానవతా దృక్పథంతో చల్లని తాగునీటిని (కూల్ వాటర్) పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ కరుడుగట్టిన ఎండల్లో ఐకెపి కేంద్రానికి ధాన్యం తెచ్చే రైతన్నలు, రాత్రింబవళ్లు కష్టపడే అమాలీ కార్మికులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ చిన్న ప్రయత్నం చేశామని తెలిపారు. గ్రామంలోని ప్రజల, రైతుల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యతని, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఐకెపి సెంటర్ నిర్వాహకులు, అమాలీలు మరియు స్థానిక రైతులు ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు మరియు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ నేత కోలేటి. భవాని శంకర్ సతీమణి పార్థివ దేహానికి నివాళులు లర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**జనసముద్రం న్యూస్ మే 21 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

పినపాక మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్ గారి సతీమణి శ్రీమతి జయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో స్వర్గస్థులు అవ్వడంతో వారి నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లిబూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు . సతీమణి మరణంతో ఇవ్వరా దుఃఖంతో ఉన్న భవానీ శంకర్ ను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ని తెలియజేశారు. పొట్టు రంగారావు , తాల్లూరి జగదీశ్వరరావు , హరి ప్రసాద్ , శివ గారు, దోసపాటి వెంకటేశ్వరరావు , మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్ , వాడే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# గుండెపోటుతో ఒకరు మృతి

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కండ్లే శ్రవణ్ కుమార్**

మే 21 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రాంపూర్

గ్రామానికి చెందిన దాసరి చంద్రమోహన్(53) అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతుని బంధువులు తెలిపిన ప్రకారం చంద్రమోహన్ గత కొన్ని సంవత్సరాల నుండి కరీంనగర్ లో సివిల్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు అని తెలిపారు. వృద్ధులైన చంద్రమోహన్ తల్లిదండ్రులు రాంపూర్



గ్రామంలో ఉండటంతో ఆయన సతీమణి గత మూడు రోజుల క్రితం రాంపూర్ కు వచ్చి వారి బాగోగులు చూసుకుంటున్నారు. కరీంనగర్లో ఒంటరిగా ఉన్న చంద్రమోహన్ కు బుధవారం రాత్రి చాతిలో నొప్పి రావడంతో తన స్నేహితుడికి ఫోన్ చేసి తెలిపాడని వెంటనే వచ్చిన స్నేహితుడు హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స చేయించారని తెలిపారు. బుధవారం రాత్రి కరీంనగర్ లోని ఇంటికి వచ్చిన చంద్రమోహన్ కు గురువారం తెల్లవారుజామున మళ్లీ గుండెపోటు రావడంతో స్నేహితుడు వెళ్లేసరికి మృతి చెందాడు. చంద్రమోహన్ కు భార్య రజిత పాటు ఇరువురు కూతుళు తేజస్విని, అంజలి వృద్ధులైన కౌసల్య, నరసయ్య అనే తల్లిదండ్రులున్నారు. గురువారం సాయంత్రం స్వగ్రామైన రాంపూర్ లో చంద్రమోహన్ అంత్యక్రియలు నిర్వహించారు

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సాధించిన మాదల సంజయ్ ప్రీతం

**విజయవాడ జన సముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన మాదల సంజయ్ ప్రీతం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సాధించారు ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు ఫిబ్రవరి 2వ తేదీన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సామూహిక కీబోర్డ్ వాయించే కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2000 మంది కీబోర్డ్ వాయిద్య కారులు పాల్గొని గంటసేపు ఆగకుండా కీబోర్డ్ ప్లే చేశారు వీరిలో ప్రతిభ చూపిన 777 మందికి విజయవాడ హల్లెలూయ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వాహకులు దండిగి ఆగస్టీన్ ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రశంస పత్రాలు అందజేశారనీ ఆయన పేర్కొన్నారు. వీరిలో విజయవాడ పట్టణాన్ని పట్టణానికి చెందిన మాదల సంజయ్ ప్రీతం



హల్లెలూయ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు ఆగస్టు దండంగి చేతులు మీదుగా గిన్నిస్ పత్రాలు అందుకున్నారు పట్టణానికి చెందిన పలువురు వీరిన 'ది బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ టీచర్లు, వారి తల్లిదండ్రులు సంజయ్ ప్రీతంని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# దళిత ద్రోహి జగన్ రెడ్డి

- వైసీపీ పాలనలో దళితుల ప్రాణాలకు రక్షణ కరువు
- వెంకటాచలం మండలం కసుమూరులో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో దళితుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది ఉదయగిరి నారాయణ అనే దళిత సోదరుడిని పొదలకూరు పోలీసుస్టేషన్ లో చిత్రహింసలు పెట్టిచంపారు వైసీపీ నేతల ప్రోద్బలంతో పోలీసుల చేసిన




దాష్టీకం బయటపడుతుందని నారాయణ భౌతికకాయాన్ని కులసంప్రదాయాలకు విరుద్ధంగా బలవంతంగా దహనం చేయించారు కావలిలోనూ దుగ్గిరాల కరుణాకర్ ప్రాణాలను వైసీపీ నేతలు బలితీసుకున్నారు రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై అనేక దారుణాలు జరిగాయి కోవిడ్ విపత్తు సమయంలో మాస్క్ అడిగారని వైద్యుడు సుధాకర్ ను నడిరోడ్డుపై చిత్రహింసలు పెట్టారు..చివరకు ఆయన ప్రాణాన్నే బలిగొన్నారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారు. ఇలా చెప్పుకుంటూ



పోతే వైసీపీ హయాంలో దళితులపై జరిగిన ఆకృత్యాలు ఎన్నో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే దళితులు ప్రశాంతంగా జీవిస్తున్నారు అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితులకు రక్షణగా నిలుస్తున్నారు కార్యక్రమంలో పాల్గొన్న నల్లబాళెం వెంకటాద్రి, తాటిపర్తి సునీల్, కడివేటి శేషయ్య, దాసి చక్రధర్, అస్తోటి నాగరాజు, ఆస్తోటి రవికుమార్, కూరపాటి మస్తానయ్య తదితరులు

# అక్కంపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఆటో - - పలువురికి తీవ్ర గాయాలు**

**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరు జిల్లా, తడ మండలం అక్కంపేట బస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. వేగంగా వెళ్తున్న ఒక ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కన నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్తో పాటు అందులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక గ్రామస్తులు అప్రమత్తమై క్షతగాత్రులను రక్షించేందుకు ముందుకొచ్చారు. వెంటనే అత్యవసర సిబ్బందికి సమాచారం అందించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ప్రమాద సమయంలో ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనకు ఆటో అధిక వేగమే కారణమై ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 21:రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

ఆదేశానుసారం , బుధవారం విజయవాడ క్యాంపు కార్యాలయం బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి మరియు కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ ను కలిసిన ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.

ఈ ఎన్ సి/ఆర్ డబ్ల్యూ ఎస్

ఒంటిమిట్ట తాగునీటి సమస్య మీద ఈఎన్సి గాయత్రి ని,మరియు సీఈ హరి నాయక్ ను, కలిసి ఇంచార్జ్ ఆదేశంతో ఇన్చార్జి లెటర్ ఇచ్చి ఒంటిమిట్ట రెండు కోట్లతో తాగునీటి పైపులైన్ ఒంటిమిట్ట గ్రామంలో



రీప్లేస్మెంట్ దాదాపు 45 సంవత్సరాలు పైబడి పాత పైప్లైన్ ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని చెప్పడంతో, ఈ ఎం సి గాయత్రి సి ఈహరి నాయక్ వీరిద్దరూ స్పందించడం జరిగినది .అలాగే చిన్న కొత్తపల్లి కి సంబంధించిన 35 లక్షల పైప్ లైన్ రీప్లేస్మెంట్ చేయాలని కోరగా స్పందించి త్వరలో ఆదేశాలు జారీ చేస్తాము అని చెప్పారు

ఒంటిమిట్ట మండల సమస్యలపై మంత్రిని కలవడం జరిగింది వినతి పత్రం రూపంలో ఒంటిమిట్ట మండల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు పోవడం జరిగింది.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి..ఈ కార్యక్రమం జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ,సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరికలు





**మూడు కుటుంబాలకు కాంగ్రెస్ కండువాలు**

**మార్కాపురం, మే 21 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం పట్టణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి సమక్షంలో మూడు కుటుంబాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సయ్యద్ ఆయేషా, బాల కోటేశ్వరరావు, షేక్ అనీస్ తదితరులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల జీవన పరిస్థితులు మెరుగ్గా ఉండేవని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుడి జీవనం భారంగా మారిందన్నారు. కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ పేదలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

దేశంలో, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు ఊరట లభిస్తుందని, రానున్న రోజుల్లో మరింత మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, సామ్యూల్, బేతం జీవయ్య, గురువయ్య, చంద్రశేఖర్ రెడ్డి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ షాక్షావలి, షేక్ గౌస్ బాషా, సయ్యద్ రహమతుల్లా, షేక్ అల్తాఫ్, షేక్ ఇమ్రాన్, బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవమే చంద్రబాబు ధ్యేయం..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 21**

దళితుల ఆత్మగౌరవం, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రారంభించారు. చర్చి నందు సంఘస్తులతో కలిసి, ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జగన్ రెడ్డి హయంలో వైసీపీ మూకలు గ్రామం నుంచి దళితులను వెలివేస్తే.., నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదే గ్రామంలో వారిని తీసుకొచ్చి అన్ని విధాలుగా నిలబెట్టడమే కాకుండా, ఆదుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై సాగించిన దమనకాండ వైసీపీ నీచ రాజకీయాలకు అద్దంపడతాయని పేర్కొన్నారు.



అంతేకాకుండా వెనకబడి ఉన్న మాచర్ల నియోజకవర్గాన్ని కుప్పంతో సమానంగా నిధులు కేటాయించి, అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనలో సీఎం చంద్రబాబు తనదైన



ముద్ర వేసుకుంటున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఏడాదిలో జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి, ప్రజలందరికీ ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి, జాతి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, టీడీపీ మండల అధ్యక్షులు దుర్గెంపూడి జానకిరామయ్య, మాగులూరి నారయ్య, బృంగా లింగయ్య, రామాంజి, సింగు నాగేశ్వరరావు, మధార్, ఏసోబు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు అపోలో హాస్పిటల్ కు అరుదైన ఘనత.




**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

800పైగా రోబోటిక్ సర్జరీలు పూర్తి అద్భుతమైన వైద్య సేవలు అందిస్తున్న ఆర్థోపెడిక్ విభాగంత్వరలోనే వెయ్యికి చేరుకుంటామంటున్న వైద్య బృందం తక్కువ ఫీజులతోనే జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు మీడియా సమావేశంలో అపోలో ఆర్థోపెడిక్ విభాగ వైద్య బృందం

# చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

- భారీగా పెరిగిన ఆదాయం రూ. 2.06 కోట్లు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 15 రోజులకు రూ.2,06,21,794/- బంగారం 0.281 గ్రాములు, వెండి 2.887 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.2000/- (13) పాత రూ. 1000/-(1)పాత రూ.500 (8నోట్లు) చెల్లని రూ. 31,000/- నోట్లతో పాటు 13 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ వి .చందన ,ఏఈవోలు, సూపరింటెండెంట్లు,



ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి భక్తురాలి 'నిలువు దోపిడీ' మొక్కు ...120 గ్రాముల బంగారు ఆభరణాలు సమర్పణ.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తుల అచంచల విశ్వాసానికి ప్రతీకగా ఒక అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. గురువారం నిర్వహించిన శ్రీవారి హుండీల లెక్కింపులో ఒక భక్తురాలు తన భక్తిని చాటుకుంటూ భారీగా బంగారు ఆభరణాలను సమర్పించారు.సదరు భక్తురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, తన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని స్వామివారిని వేడుకున్నారు. స్వామివారి కృపతో ఆరోగ్యం కుదుటపడటంతో, తన మొక్కును తీర్చుకునేందుకు ఆలయానికి విచ్చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే "నిలువు దోపిడీ" మొక్కులో భాగంగా, తన ఒంటిపై ఉన్న ఆభరణాలను భక్తిశ్రద్ధలతో హుండీలో సమర్పించారు.ఆలయ అధికారులు నిర్వహించిన హుండీ లెక్కింపు సమయంలో ఈ ఆభరణాలు లభ్యమయ్యాయి. వీటి బరువు సుమారు 120 గ్రాములు ఉంటుందని అధికారులు ధ్రువీకరించారు. సాధారణంగా భక్తులు చిన్నా చితకా కానుకలు సమర్పించడం పరిపాటే అయినప్పటికీ, ఒకే భక్తురాలు ఇంత పెద్ద మొత్తంలో ఆభరణాలను సమర్పించడం హుండీ లెక్కింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మాచర్ల పట్టణంలోని 10వ వార్డులో జరిగిన పారిశుద్ధ్య పనులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 21 ;**

మాచర్ల పట్టణంలో గురువారం 10వ వార్డులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమీషనర్ ధూళిపాళ్ళ వేణు బాబు, 63వ బూత్ ఇంచార్జ్ లు ఎస్.కె జానీ భాష, టిడిపి నాయకురాలు వేముల మంగమ్మ, జన్జల సత్యనారాయణ, ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, బత్తుల చెన్నకేశవులు పాల్గొని డ్రైనేజీ పనులు, వ్యర్థాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.





# గో టు విలేజ్ క్యాంపెయిన్ విజయవంతం చేయండి




**•మంద వేణు మాదిగ**

**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకొని ఏప్రిల్ 25 నుండి జూలై 5 వరకు గ్రామాల్లో పర్యటించలని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెస్పి ఇంచార్జ్ మంద వేణు మాదిగ కోరారు గన్నవరం లో అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఎన్ఆర్పిఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గ పిలుపుమేరకు గ్రామాలకు వెళ్లి విద్య , ఉద్యోగ,ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవతనకి అవసరమైన ప్రణాళికలను రూపొందించి వివరించాలని వర్గీకరణ జరగటం వలన విద్య , ఉద్యోగ అవకాశాలు గురించి వివరించడం అలాగే ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను నిర్మించడం ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మలు లేని గ్రామాలలో జండా దిమ్మలను నిర్మించాలని జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ దినోత్సవం నాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా రెపలాడాలని పిలుపునిచ్చారు ఈ సమావేశానికి కృష్ణాజిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు బాబు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం ఎమ్మెస్పి కో ఇన్ఛార్జ్ కొప్పులు కామేశ్వరరావు మాదిగ ఎంఈఎఫ్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు ఉంగుటూరు ఎమ్మెస్ పి మండల ఇంచార్జ్ పులపాక పాస్కల్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఎం ఎస్ పి ఇన్చార్జి ఓటిగడ్డ దేవదాసు మాదిగ విజయవాడ రూరల్ మండలం ఎంఆర్పి ఇంచార్జ్ ఉక్కిలిగడ్డ కుక్కిలిగడ్డ కమల రాజు మాదిగ గన్నవరం టౌన్ అధ్యక్షులు అబినాష్ మాదిగ ఎం ఈ ఎఫ్ నాయకులు దేవరపల్లి రాబర్ట్ జాన్సన్ ఎమ్మార్పీఎస్ నాయకులు జోనపూడి ప్రభాకర్ మాదిగ రాచేటి ప్రశాంత మాదిగ మొదలగువారు పాల్గొన్నారు

# రుక్మిణి ఫౌండేషన్ బాటసారులకు సంవత్సరం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం




**•మానవ హక్కుల ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల ప్రసార కార్యదర్శి బత్తిన.**

**గోకవరం జన సముద్రం న్యూస్ మే 21.**

మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రుక్మిణి ఫౌండేషన్ నిరంతర సేవా కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ మరియు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి బత్తిన రామకృష్ణ గురువారం గోకవరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా కల్లూరు కొత్త బస్ స్టాండ్ లో రుక్మిణి ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి ఆధ్వర్యంలో గురువారం నుండి 2027 మే 21 తారీకు వరకు అనగా సంవత్సరము పాటు ప్రయాణికులకు, బాటసారులకు ఉచిత మినరల్ వాటర్, మజ్జిగ, పంపిణి చేయుటం ఈరోజు ప్రారంభించారని జరిగినదని, నేటి నుండి సంవత్సరం పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదులుగా వచ్చిన కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ డి. మోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రరావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హాజరై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బత్తిన రామకృష్ణ తెలిపారు. ఇలాంటి నిరంతర సేవ కార్యక్రమం చేస్తున్నందుకు రుక్మిణి ఫౌండేషన్ వారిని అభినందించారని, రుక్మిణి ఫౌండేషన్ ఫౌండర్ ఎనుముల రాము, ఖాజా, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ డాక్టర్ తెళ్లూరి చిన్న యేసు,పార్వతి తదితరులు పాల్గొన్నారని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో ప్రారంభానికి మానవ హక్కుల ఫౌండేషన్ ఒక ప్రాణాలికబద్ధంగా అడుగులు వేస్తుందని మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రచార కార్యదర్శి బతిన రామకృష్ణ తెలిపారు

# వాటర్ ప్లాంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి : విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**•ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లలో అధికారుల తనిఖీలు**

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటిని అందిస్తున్న పబ్లిక్, ప్రైవేటు వాటర్ ప్లాంట్లలో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాణ్యత లేని, కలుషిత తాగునీరు సేవించడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున తక్షణం గన్నవరం నియోజకవర్గంలోని ప్రైవేటు, పబ్లిక్ వాటర్ ప్లాంట్లలో తనిఖీలు నిర్వహించి సదరు ప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని ల్యాబ్ లలో పరీక్షలు చేయించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన యార్లగడ్డ తక్షణం అన్ని వాటర్ ప్లాంట్లను పరిశీలించి నిర్దిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్లలో ఎప్పటికప్పుడు ఫిల్టర్లు మార్చేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటించని, నిబంధనలు ఉల్లంగించిన ప్లాంట్ల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా అధికారులు క్రమం తప్పకుండా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని, తనిఖీల నివేదికను ఉన్నతాధికారులతో పాటు తనకు సమర్పించాలని ఆదేశించారు.

# మహిళల భద్రతకు పెద్దపీట.. నేరాల నియంత్రణపై విద్యార్థినులకు అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి దిశానిర్దేశం..



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 21:**

సమాజంలో మహిళల రక్షణ, భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా యువత నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారు,. పిలుపునిచ్చారు. గురువారం మదనపల్లిలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మహిళల భద్రత, రహదారి క్రమశిక్షణ, సైబర్ నేరాల పట్ల అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు విచ్చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.... ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఆన్లైన్ లావాదేవీల పట్ల విద్యార్థినులు, మహిళలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లకు స్పందించి మోసపోవద్దని, ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' లాంటి కొత్త రకం సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత భవిష్యత్తును బూడిద పాలు చేస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని జిల్లా నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాల విక్రయాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్పీ గారు స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని, ఎలాంటి ఆపద సమయాల్లోనైనా భయపడకుండా తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ను కానీ, లేదా టోల్ ఫ్రీ నంబర్లు 100, 112 లను కానీ సంప్రదించాలన్నారు. అలాగే మాదకద్రవ్యాల సమాచారం కోసం ప్రత్యేక ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రతి మహిళా తమ స్మార్ట్ఫోన్లలో



"శక్తి యాప్" ను డౌన్లోడ్ చేసుకోవాలని, విపత్కర పరిస్థితుల్లో ఈ యాప్లోని ఎస్ఓఎస్ (SOS) బటన్ నొక్కితే కేవలం కొద్ది నిమిషాల్లోనే శక్తి టీమ్స్ లేదా స్థానిక పోలీసులు మీ వద్దకు చేరుకుని రక్షణ కల్పిస్తారని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు.

అనంతరం అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి గారు మాట్లాడుతూ.... చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులు తమ కాలేజీ పరిసరాల్లో గానీ, ప్రయాణాల్లో గానీ వేధింపులకు గురైతే నిశ్శబ్దంగా భరించకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బాధితులకు తక్షణ న్యాయం అందిస్తున్నామని వివరించారు.

ఈ సదస్సులో మదనపల్లి డిఎస్పీ శ్రీమతి బి. పావని గారు మాట్లాడుతూ.... విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజంలో అగ్రస్థానంలో నిలవాలే తప్ప, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల, పరిచయం లేని వ్యక్తుల పరిచయాల వల్ల జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు. మహిళా రక్షణ చట్టాలు, శక్తి టీమ్స్ పనితీరుపై ఆమె అవగాహన కల్పించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ . రమణారెడ్డి గారు మాట్లాడుతూ.. తమ విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, స్వయంగా జిల్లా ఎస్పీ గారు మరియు ఉన్నతాధికారులు విచ్చేసి ఇంతటి అద్భుతమైన అవగాహన సదస్సును నిర్వహించడం పట్ల జిల్లా పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి అవగాహన క్లాసులు విద్యార్థినులలో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జి. శంకర మల్లయ్య, మదనపల్లి రూరల్ సీఐ రవి నాయక్, మదనపల్లి టూ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ, ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు, శక్తి టీం సిబ్బంది ముని కుమార్ నాయక్, మణికంఠ, వీణ, శశికళలతో పాటు విశ్వం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, ఐసిడిఎస్ అధికారులు, ఆశావర్కర్లు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మదనపల్లిలోని ఎస్పీ గారి కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపిఎస్ గారు..




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 21:**

అహర్నిశలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసు అధికారుల, సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపిఎస్ గారు గురువారం మదనపల్లిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. విధి నిర్వహణలో నిత్యం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే పోలీసులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా, ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. అంజనా స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సిబ్బందికి అత్యంత కీలకమైన సి.బి.సి (రక్త పరీక్ష), కిడ్నీ, లివర్, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలతో పాటు బ్లడ్ షుగర్ మరియు మూత్ర పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు హోంగార్డులు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణ కోసం ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. పోలీసుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన అంజనా డయాగ్నోస్టిక్స్ యాజమాన్యానికి ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి గారు, ఏఆర్ డిఎస్పీ శ్రీ డి.ఏడుకొండల రెడ్డి గారు, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హోంగార్డులతో పాటు పోలీసు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత మెడికల్ చెకప్ పరీక్షలు చేయించుకున్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన వైఎన్ఆర్ చారిటీస్




**హనుమాన్ జంక్షన్, మే 21 : జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్. ఆర్థిక కష్టాల్లో ఉన్న సదరు కుటుంబానికి స్వయం ఉపాధి మార్గాన్ని చూపించి మానవత్వం చాటుకున్న వైఎన్ఆర్ చారిటీ సంస్థ. గన్నవరం నియోజకవర్గంలో, బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని కృత్తివెంటి ఉదయ భాస్కర్ అనారోగ్య కారణం చేత ఉపాధి కోల్పోవడం జరిగింది. వారి జీవనోపాధి నిమిత్తం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. తమకు జీవన ఉపాధి కల్పించాలని స్థానిక సమాజ సేవకులు కొల్లి బుజ్జి ను ఆశ్రయించగా తక్షణమే స్పందించిన వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ వారి ద్వారా లబ్ధిదారుని జీవనోపాధి నిమత్తం పచారి సరుకులు అమ్ముకోవడానికి బడ్డీ కోట్టును అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైఎస్ఆర్పి మూర్తి, కొల్లి బుజ్జి రెబ్బన్ కట్ చేసి, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో తమను ఆర్థికంగా ఆదుకుని, అండగా నిలిచిన వై ఎన్ ఆర్ చార్జెస్ సంస్థకు మరియు కొల్లి బుజ్జి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారుడు. ఈ కార్యక్రమంలో వై ఎన్ ఆర్ చారిటీస్ సభ్యులు వైయస్సార్పీ మూర్తి, కొల్లి బుజ్జి, వీరమాచినేని నాగయ్య, వీరమాచినేని రాంబాబు, మేడేపూడి రామ్మోహన్ రావు, తదితర స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై మండిపడ్డ ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు




**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

జనసేన పార్టీపై, పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై, మంత్రి నాదెండ్ల మనోహర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై పార్టీ పీఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ అశోక్, నెరుసు కృష్ణాంజనేయులు, రుద్ర శేఖర్ నాయుడు, మద్దిల రామకృష్ణ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు వారు మీడియాతో మాట్లాడారు. మేధావి అని చెప్పుకునే ప్రొఫెసర్ నాగేశ్వరరావు దిగజారి జనసేన పార్టీపై అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీకి పూర్తి అనుకూలంగా మాట్లాడుతూ అది తన విశ్లేషణ అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అక్రమ ఆస్తులు సంపాదించి, కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు నమోదు చేసి సుమారు 16 నెలలు పైగా జైల్లో ఉన్న వ్యక్తికి అనుకూలంగా మాట్లాడటంలో ఆంతర్యం ఏంటో ప్రజలకు వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయంగా, ప్రజాసేవలో ముందుకు వెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. జనసేన పార్టీపై, పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై, మంత్రి నాదెండ్ల మనోహర్ పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రుల దగ్గరికి వెళ్లిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారు అన్న విషయాన్ని మేధావి అని చెప్పుకునే ప్రొఫెసర్ నాగేశ్వరరావు మర్చిపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే అత్యధికంగా 13 అవార్డులు అందుకున్నాయనీ గుర్తు చేశారు. జల జీవన్ మిషన్ ద్వారా కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామాలలో మంచినీటి వసతులు కల్పించి ప్రజలకు మేలు చేసిన వ్యక్తిగా నిలిచారన్నారు. గిరిజన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి, కూడా మౌలిక వసతులు కూడా కల్పించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కిందని తెలిపారు. హైదరాబాదులో కూర్చొని ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై విశ్లేషణ చేస్తున్నానని అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రోజురోజుకి రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పెరుగుతున్న ప్రజాదారణ చూడలేకే ఒక వర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పేటీఎం బ్యాచ్ తో కలిసి ప్రొఫెసర్ నాగేశ్వరరావు చేస్తున్న అసత్య ఆరోపణలను రాష్ట్ర ప్రజలే ఖండిస్తున్నారని పేర్కొన్నారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవ చేయాలి అనే గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చిన రాజకీయ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అటువంటి వ్యక్తిపై నిరాధారంగా చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన విధ్వంసాలు, ప్రస్తుతం కుటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఏమాత్రం కనిపించడం లేదా అని ప్రొఫెసర్ నాగేశ్వరరావుని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి రమణ, 63వ డివిజన్ జనసేన అధ్యక్షులు చిగుళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళాలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు గురువారం రూ. 2,00,000/-ఏలూరుకు చెందిన ఎం. రాఘవాచార్యులు రూ. 1,00,000/- మరొక దంపతులు ఏలూరుకి చెందిన ఎం. శ్రీదేవి కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని చెక్కు ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



# సోలార్ ఎనర్జీ నిల్వ... సింగరేణికి సిరులు..

- మిగులు సోలార్ విద్యుత్కు విలువ తెచ్చిన సింగరేణి
- మిగులు సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు
- నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు... బీఈఎస్ఎస్తో రూ.26 లక్షల ఆదా





రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ధి చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్కు అనుబంధంగా 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ. 2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది.

### బీఈఎస్ఎస్ ఉపయోగం ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇన్ హౌజ్ ప్లాంట్లుగా గుర్తించి తెలంగాణ విద్యుత్తు గ్రిడ్డులకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ప్లాంట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప్లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ప్లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది.మందమర్రి లో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా లలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ప్లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవసరమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వారా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ధి చేకూరింది. ఒక మెగావాటు సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయవంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

# పేదరికం నుంచి ప్రగతి వైపు...

- మంత్రి సీతక్క ఆలోచనలు ఆచరణలో పెడుతున్న సెర్ప్
- మహిళా రైతులకు గ్లోబల్ మార్కెట్ అవకాశాల కల్పన

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క నేతృత్వంలోని సెర్ప్ (రాజుక్రా) గ్రామీణాభివృద్ధిలో నూతన రంగాల్లో అడుగుపెడుతోంది. గ్రామీణ పేదరిక నిర్మూలనకు అసలైన అర్థం చెబుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని సన్న, చిన్నకారు రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా మహిళా రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో రైతులను నేరుగా మార్కెట్కు అనుసంధానం చేస్తూ మధ్య దళారుల వ్యవస్థకు చెక్ పెడుతోంది.

రైతులు పండించిన పంటలను మధ్యవర్తులు లేకుండా నేరుగా మార్కెటింగ్ వ్యవస్థను సెర్ప్ ఏర్పాటుచేసింది. అంతేకాకుండా ఆన్లైన్ మార్కెటింగ్, ఆధునిక రిటైల్ సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో రైతులను అనుసంధానం చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తోంది.

సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "భేనిశాన్" రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య (ఫ్రీజ) రాష్ట్రంలోని మామిడి రైతులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వనపర్తి జిల్లా పెబ్బేరు గ్రామానికి చెందిన రైతు బాలకృష్ణ దంపతులు ఈ సీజన్లో మల్లిక రకం మామిడి పండ్లను విదేశాలకు ఎగుమతి చేయడం చిన్న రైతులకు కొత్త ఆశలు నింపింది. దీంతో ఇప్పటి వరకు మామిడి రైతులకు రూ.151 కోట్ల వ్యాపారం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు అదనంగా 15 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం లభిస్తోందన్నారు.

గతంలో కొద్దిపాటి ఉత్పత్తి ఉన్న రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్లలకు ఎగుమతులు అసాధ్యంగా భావించేవారు. కానీ "బేనిశాన్" ద్వారా సమీకరణ, గ్రేడింగ్, ప్యాకింగ్, రవాణా, సప్లై చైన్ సదుపాయాలు కల్పించడం వల్ల చిన్న రైతులు కూడా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేరుకునే అవకాశం లభిస్తోంది. రిలయన్స్, ఫ్లిప్కార్ట్, బిగ్బాస్కెట్, మెట్రో క్యాష్ అండ్ క్యారీ, మోర్, స్టార్ బజార్, రత్నదీప్ వంటి ఆధునిక రిటైల్ సంస్థలతో పాటు పలు అగ్రో ప్రాసెసింగ్ కంపెనీలతో భేనిశాన్ ఒప్పందాలు కుదుర్చుకుంది.

గతంలో చిన్న సన్న కారు రైతులు తక్కువ పంట ఉత్పత్తి చేయడం వల్ల పెద్ద వ్యాపారులు వారిని పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు. దీంతో దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఫ్రీూల ద్వారా రైతుల ఉత్పత్తులను సమీకరించి పెద్ద మార్కెట్లకు విక్రయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోంది.

ప్రస్తుతం భేనిశాన్ సమాఖ్య పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 84 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పనిచేస్తున్నాయి. ఇవి 30 జిల్లాలు, 404 మండలాలు, 3072 గ్రామాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. మొత్తం 1.09 లక్షల మంది సన్న, చిన్నకారు రైతులు సభ్యులుగా ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులే కావడం విశేషం.

సెర్ప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రజిత నారెడ్ మాట్లాడుతూ, ఎగుమతులకు వెళ్లే ప్రతి పండును నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేకంగా ఎంపిక చేసి ప్రాసెస్ చేస్తున్నామని తెలిపారు. మామిడి పండ్ల నాణ్యత కాపాడేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో తెంపడం, గ్రేడింగ్ వంటి ప్రక్రియలపై రైతులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన అంటే కేవలం పథకాల అమలు మాత్రమే కాదని, గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయం వచ్చే వ్యవస్థను నిర్మించడమే అసలు లక్ష్యమని మంత్రి సీతక్క ఆలోచనలకు అనుగుణంగా సెర్ప్ ద్వారా రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతు పండించిన పంటకు మార్కెట్ కల్పించడం, మధ్యదళారుల ఆధిపత్యాన్ని తగ్గించడం, మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం దిశగా సెర్ప్ తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

# పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు పై బిఆర్ఎస్ పాదయాత్ర

### ...మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ..




పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు పై బిఆర్ఎస్ పాదయాత్ర అనగానే హడావుడి స్టార్ట్ చేశార ని వెంటనే సీఎం రివ్యూ చేశారు ఇరిగేషన్ అధికారులు లేకుండా సీఎం రివ్యూ చేస్తే ఏం లాభంలిఅని చెప్పారు రెండున్నరేళ్లలో రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నార ని పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుతోనే మా బ్రతుకులు ముడిపడి ఉన్నాయ ని గత ప్రభుత్వంలో జూపల్లి కృష్ణారావు మంత్రిగా ఉన్నార ని రైతు బంధు లేదు,విత్తనాలు సరిగా ఇవ్వడం లేద ని మేము పాదయాత్ర బరాబర్ స్టార్ట్ చేస్తామువేము చేసిన పనులను ప్రజలకు చూపిస్తామ ని వివరించారు పాలమూరు,రంగారెడ్డి ద్వారా ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందేలిఅని నార్లాపూర్,ఏదుల రిజర్వాయర్లు 95 శాతం పూర్తి అయ్యాయికాలువలు దాదాపు 98 శాతం బిఆర్ఎస్ హయాంలో పూర్తి చేశాము లికాంగ్రెస్ వచ్చిన తర్వాత టెండర్లు క్యాన్సల్ చేశార ని ధ్వజమెత్తారు ఏపీలో చీఫ్ సెక్రెటరీగా పని చేసిన ఆదిత్య నాథ్ దాస్ ను సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకున్నార ని తెలంగాణ,ఏపీ విభజన నీళ్లు,ఉద్యోగాల కోసం జరిగింది ఆదిత్య నాథ్ దాస్ తో తెలంగాణకు నష్టం జరుగుతోంద ని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ సలహాదారుగా ఎవరూ దొరకలేదా...?కాంగ్రెస్ ఏం చేసిందో మీరు పాదయాత్ర చేసి చూపించండ ని పాలమూరు జిల్లా నాశనం కావాలా...?

పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరా ఎండిపోకుండా కేసీఆర్ ప్రాజెక్టులను డిజైన్ చేశార ని అన్నారు జనవరిలోనే జూరాల ఎండిపోయింద ని జూరాల నుంచి నీళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారుశ్రీశైలం నుంచి మే నెలలో నీళ్లు లిఫ్ట్ చేసుకోవచ్చు పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు టెండర్లను రీ కాల్ చేయండ ని డిమాండు చేశారు ఏపీ ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం ఒక్కటి అయ్యాయిఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో చనిపోయిన వారి జాడ ఇప్పటి వరకు లేద ని సీఎం రేవంత్ రెడ్డిని చరిత్ర క్షమించదు మా పాదయాత్ర జూన్ లో ఉంటుంద ని అన్నారు త్వరలోనే తేదీ ప్రకటిస్తాము పాలమూరు జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నించాల ని తెలంగాణపై బాధ్యత లేని వ్యక్తులకు ప్రేమ అర్థం కాదునార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు మా పాదయాత్ర ఉంటుంద ని వచ్చే ఆరు నెలల్లో పాలమూరు,రంగారెడ్డిని పూర్తి చేయాలి...పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టు అనుమతులకు గోదావరి కావేరి లింక్ ప్రాజెక్టు తో లింక్ పెట్టడం తెలంగాణ పాలిట ద్రోహమే అవుతుంద ని పేర్కొన్నారు

..కేంద్రం లో టీడీపీ అనుకూల ప్రభుత్వం ఉందని ఏపీ కి అనుకూల నిర్ణయాలు తీసుకుంటారా ?.బీ ఆర్ ఎస్ కు ఐదుగురు ఎంపీ లు ఉంటే తెలంగాణ కు ఇంత అన్యాయం జరిగేదా ?

..ఢిల్లీ లో తెలంగాణ అనుకూల గొంతులు లేకపోవడం వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు

...మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్...

కేసీఆర్ సీఎం అయ్యాక సాగు నీటికి ప్రాధాన్యత ఇచ్చారు

పాలమూరు,రంగారెడ్డిలో ఐదు రిజర్వాయర్లు పూర్తి చేశామ ని అన్నారు

కాంగ్రెస్,టీడీపీ పాలనలో పాలమూరును ఎండబెట్టార ని

పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు

జూపల్లి కృష్ణారావు బిఆర్ఎస్ హయాంలో మంత్రిగా ఉండి మమ్మల్ని తీసుకువెళ్లి పాలమూరు,రంగారెడ్డి పనులను చూయించార ని తెలిపారు

...మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి..

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు దాదాపు పూర్తి అయింద ని

రెండున్నరేళ్లలో పాలమూరు జిల్లా వాసి రేవంత్ రెడ్డి సీఎం అయినా పాలమూరు,రంగారెడ్డిని పూర్తి చేయలేదు

పాలమూరు రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి వివక్ష ఎందుకు

కొల్లాపూర్ నియోజకవర్గంలో సింగోటం లింక్ కెనాల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేద ని మండిపడ్డారు

కొల్లాపూర్ నియోజకవర్గంలో లిఫ్ట్ లన్నీ పూర్తి చేయాలి

రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాల ని

మంత్రి నియోజకవర్గంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది

త్వరలోనే పాదయాత్ర చేస్తామ ని అన్నారు

# సింగవరంలో మూడో గురువారం పర్యటన

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 21/ జనసముద్రం న్యూస్ :**





స్థానిక మండలంలోని సింగవరం గ్రామపంచాయతీ నందు గురువారం 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" కార్యక్రమం ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని భూ సమస్యలు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను స్వీకరించి వాటి పరిష్కార దిశగా తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతుల నుండి 10 వినతలు అందగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రీసర్వే డీటీ, దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి పాటి సత్యనారాయణ, విలేజ్ సర్వే ప్రతిభ, వీఆర్వో గంగరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో సాయి ప్రియాంక కాలనీ కి మోక్షం..

### సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన టిడిపి నేతలు..

**గోకవరం జన సముద్రం న్యూస్ మే 21.**





తూర్పుగోదావరి జిల్లా గోకవరం పంచాయతీ పరిధిలోని సాయి ప్రియాంక కాలనీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో సీసీ రోడ్డుకు స్థానిక టిడిపి నేతలు శంకుస్థాపన కార్యక్రమం చేశారు.. ఏళ్ల తరబడి సాయి ప్రియాంక కాలనీ వాసుల అవస్థలను చూసి తక్షణమే ఆ కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశించారు .. అధికారులు స్థానిక నాయకులు కొబ్బరికాయ కొట్టి రోడ్డుకు శ్రీకారం చుట్టారు ..సుమారు 50 లక్షల రూపాయలు వ్యయంతో సిసి రోడ్డు వేయడానికి ముందుకు రావడంతో కాలనీవాసులు రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు..20 ఏళ్ళ నుంచి పడుతున్న ఇబ్బందులకు నేటితో మోక్షం కలిగించారనీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.. కాలనీలోకి సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులతో స్థానిక టిడిపి నాయకులు కొబ్బరికాయలు కొట్టారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు , మాజీ జెడ్పిటిసి బోసు బాబు, నీటి సంఘం అధ్యక్షులు ఉంగరాల రాము, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మను దొర , మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జిబాబు, ఆచంట రాజు, తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

# అడవి తల్లి బాటకు నోచుకోని వెంకటరెడ్డి పల్లి హరిజనవాడ

### పార్టీలు మారిన పాలకులు మారిన హరిజనవాడ రోడ్డు దుర్భరం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 21**





రైల్వే కోడూరు న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లె గ్రామం హరిజనవాడ రోడ్డు పార్టీలు మారిన పాలకులు మారిన కంప్యూటర్ కాలం వచ్చిన వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ రోడ్డు దిక్కులే దే ద్విచక్ర వాహనదారులు( బైస్కిల్) సైకిల్ వాహనదారులు ఆటోల వాహనదారులు వ్యవసాయ ట్రాక్టర్లు మొదలగు వాహనాలు నిత్యముఈ బాటన వెళుతున్న దాదాపు 60 కుటుంబాలు నివాసం ఉన్నా వెంకటరెడ్డి పల్లె హరిజనుల గ్రామము నుండి సిమెంటు రోడ్డుకు నోచుకోని తారు రోడ్డుకు నోచుకోని దుర్భర పరిస్థితి ప్రభుత్వం హరిజనుల గ్రామాలకు గిరిజనుల గ్రామాలకు మొదట ప్రాధాన్యతగా రోడ్లను ఏర్పాటు చేయాలి అంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వరాలు అందించిన వెంకట రెడ్డి పల్లె హరిజనవాడకు అందని అడవి తల్లి బాట

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా గుర్తించి అడవి తల్లి బాట ప్రసాదించాలని గ్రామంలోని

మహిళ లోకం ప్రత్యేకంగా కోరుతున్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిస్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు తోఆలయ అధికారులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారుదర్శనం అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ

హిందూ ధర్మానికి, సనాతన ఆచార వ్యవహారాలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందనీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందనీరాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించాననీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాం

రాష్ట్రంలో ధార్మిక చైతన్యం పెంపొందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందనీ

తిరుమల శ్రీవారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 21, 2026:**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, డి.సి.ఎం.ఎస్., రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రవాణా గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి .వి. శ్యాం ప్రసాద్ లాల్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలింపు, కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతుల కల్పన ఇతర ప్రతి అంశంపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం జైపూర్ మండలం షెట్ పల్లి లో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మండల కేంద్రంలోని సుముఖ రైస్ మిల్లు గోదాములను సందర్శించి ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలు

**-ప్రారంభించిన శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ**
**--మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు హాజరు**



**జనసముద్రం న్యూస్, కోహెడ మే 21:(కోహెడ ప్రసాద్ రావు)**

జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని కాళేశ్వరంలో పవిత్ర సరస్వతీఅంత్యపుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. త్రివేణి సంగమం వద్ద ఉదయం 5:43 గంట లకు తొలి పుష్కర స్నానం ఆచరించిన శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ పుష్కరాలను ప్రారంభించారు.

కంచి కామకోటి పీఠం పీఠాధిపతి నేతృత్వం లో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి, ప్రాణహిత, గోదావరి నదుల సంగమమైన కాళేశ్వర, ముక్తేశ్వర క్షేత్రములో వైభవంగాను ఘనంగాను జరిగిన పుష్కర ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతు లు, కొండా సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. త్రివేణి సంగమ తీరంలో ప్రత్యే క పూజలు నిర్వహిం చిన అనంతరం స్వామిజీ, మంత్రులు పుష్కర స్నానాలు ఆచరించారు.

పుష్కరాల సందర్భం గా భక్తులతోకాళేశ్వరం కిటకిటలాడుతోంది. ఇక సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రత్యేక హెలి కాప్టర్‌లో కాళేశ్వరం చేరుకోనున్నారు. గవర్నర్ తొలి రోజు పుష్కర స్నానం ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం సరస్వతీ ఘాట్‌లో జరిగే గోదావ రి హారతి, తెప్పోత్సవ కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నట్లు అధి కారులు తెలిపారు. ఇక సరస్వతి పుష్కరాల సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు




# ఘనంగారాజీవ్ గాంధీ వర్ధంతి

## జిల్లా అధ్యక్షుడితో పాటు ఘనంగా నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు.

**నెల్లూరు, మే21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, రాజీవ్ గాంధీ గాంధీ 35వర్ధంతి కార్యక్రమం నెల్లూరు పట్టణంలోని ఇందిరా భవన్ ( కాంగ్రెస్ పార్టీ కార్యాలయం) గురువారం ఘనంగా జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికిజిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థ నాయకులు పాల్గొని రాజీవ్ చిత్రపటానికి వేసి ఘనంగా నివాళు లర్పించా రూ. అనంతరం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు ఓటు హక్కు కలిగించిన ఘనత రాజీవ్ గాంధీ ది అన్నారు. 35% రిజర్వేషన్ కల్పించింది రాజీవ్వే అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెంచిన పెట్రోలు, డీజలు తగ్గించ తగ్గించాల్సింది పోయి గత ప్రభుత్వంలో డీజిల్ పెట్రోల్ ధరలు పెరగలేద అని ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు అన్నారు. 74 వ రాజ్యాంగ సవరణలు సర్పంచులకు పూర్తి



అధికారం ఇచ్చింది రాజీవ్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, సంస్కరణల వల్ల ఈ దేశానికి పునాదిగా నిలిచాయన్నారు. నెల్లూరు జిల్లాలోమద్యం ఏరులై పారుతోందన్నారు. ఎక్సైజ్ అధికారులు అవినీతులకు పాల్పడుతూ ప్రతి బాటిల్ మీద పది రూపాయలు పెంచి బ్రాందీ షాపు యజమానులు అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. నెల్లూరు జిల్లాలోప్రతినెల140 కోట్ల అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ప్రతినెల షాపు యజమానులపై ఒత్తిడి తెచ్చి ఐదు కోట్ల వరకు



టార్గెట్లు పెట్టించి అమిస్తున్నారు. పది రూపాయలు అదనంగా అమ్మడంతో తొమ్మిది కోట్ల రూపాయలు ఆదాయం వస్తోందన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి ఏ మేరకు అవినీతికి పాల్పడిందో కూటమి ప్రభుత్వం అవినీతిని కొనసాగిస్తుందన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తీసుకొని వచ్చారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులుబాల సుధాకర్, సంజయ్ కుమార్, ఇప్ప మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణే ధ్యేయం.. వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**- పరిశ్రమల ప్రాంతంలో నిరంతర నిఘా**
**- ప్రతి మహిళనూ ఇంటి ఆడబిడ్డలా గౌరవించాలి**
**- దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి:**
**సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ**

**నెల్లూరు,మే 20,జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పారిశ్రామికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి, రాత్రి పగలు తేడా లేకుండా వేలాది మంది మహిళా కార్మికులు విధులకు హాజరయ్యే సూళ్ళూరుపేట, తడ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మహిళల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చట్టాల ద్వారా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సీఐ ఎం. మురళీకృష్ణ పారిశ్రామిక ప్రాంత ప్రజలకు, యాజమాన్యాలకు పలు కీలక సూచనలు చేశారూ.

పరిశ్రమల యాజమాన్యాలదే బాధ్యత

రాత్రి వేళల్లో షిఫ్టులు ముగించుకుని వెళ్లే మహిళా ఉద్యోగులకు పరిశ్రమల యాజమాన్యాలు సురక్షితమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని సీఐ స్పష్టం చేశారు. కంపెనీ వాహనాలు నడిపే డ్రైవర్ల



పూర్తి వివరాలు, వారి ఆధార్ కార్డు, గత చరిత్రను పరిశీలించిన తర్వాతే విధుల్లోకి తీసుకోవాలన్నారు.

దిశ‘ యాప్ రక్షణ కవచం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ‘దిశ‘ ను ప్రతి మహిళా ఉద్యోగి, విద్యార్థిని తమ స్మార్ట్‌ఫోన్లలో తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఏదైనా ఆపద లేదా ముప్పు పొంచి ఉందనిపిస్తే, యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కినా లేదా ఫోన్‌ను గట్టిగా ఊపినా ( షేకచేసినా) చాలు,కేవలం 5 నుండి 10 నిమిషాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని వివరించారు.

సీసీ కెమెరాల నిఘా:

ప్రతి వ్యాపార సంస్థ, పరిశ్రమలు మరియు ప్రధాన కూడళ్లలోని ఇళ్ల యజమానులు తమ పరిసరాల్లో సీసీటీవీ( సీసీ ) కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఇవినేరాల నియంత్రణకు ఎంతో సహాయపడతాయని తెలిపారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో కొత్తగా వచ్చే అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వారిపై స్థానికులు నిఘా ఉంచాలని, అలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు

మహిళలను గౌరవిద్దాం

మనం సమాజంలో తిరిగే ప్రతి మహిళను మన ఇంట్లోని ఆడబిడ్డలాగే భావించాలి. మహిళలను ఎవరూ చిన్నచూపు చూడకూడదు. వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. పగలు, రాత్రి కష్టపడి పనిచేసే మహిళా శక్తిని ఎవరూ ఇబ్బందులకు గురిచేయకూడదు,అని సీఐ మురళీకృష్ణ హృదయపూర్వకంగా పిలుపునిచ్చారు.

పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్లు:

ప్రజలకు, మహిళా ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, ఏ చిన్న సమస్య ఉన్నా కింద పేర్కొన్న నంబర్లకు నేరుగా కాల్ చేయాలని సీఐ సూచించారు. పోలీసు పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.

సూళ్ళూరుపేట -సీఐ, ఎం.మురళీకృష్ణ: 94407 96360

సూళ్ళూరుపేట ఎస్సై, జీ. అజయ్ కుమార్: 94407 96361

తడ ఎస్సై -కొండప్పనాయుడు :-9440796362

# చెన్నైసూళ్లూరుపేట, నెల్లూరు -సూళ్లూరుపేటలోకల్ రైల్లో దోపిడీ లకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్

**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

చెన్నై నుండి సూళ్లూరుపేట వరకు నడిచే లోకల్ రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను సూళ్లూరుపేట జిఆర్పి, ఆర్పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఛేదించారు. రైలులో ఒంటరిగా ప్రయాణించే వారిని భయభ్రాంతులకు గురిచేసి సెల్‌ఫోన్లు, నగదు లాక్కుంటున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి దోపిడీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాకు చెందిన ఇదయరాజా (27), వై సూర్య (28), టి విజయ్ (27) అనే ముగ్గురు వ్యక్తులు చెన్నైసూళ్లూరుపేట, సూళ్లూరుపేట -నెల్లూరు, లోకల్ రైళ్లలో తరచుగా ప్రయాణిస్తూ ప్రయాణికులను బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్నారు. రాత్రి సమయాల్లో తక్కువ రద్దీ ఉన్న బోగీల్లోకి ఎక్కి ప్రయాణికులను భయపెట్టి వారి వద్ద ఉన్న ఖరీదైన సెల్‌ఫోన్లు, నగదు లాక్కొని పరారవుతున్నట్లు సమాచారం అందింది.

ఇటీవల ప్రయాణికుల నుంచి వరుస ఫిర్యాదులు



రావడంతో నెల్లూరు డీఎస్ఆర్పీ మురళీధర్, నెల్లూరు జిఆర్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిఆర్పి ఆర్పిఎస్ఐ హరిచందన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చెన్నైసూళ్లూరుపేట, సూళ్లూరుపేట -నెల్లూరు, రైలుమార్గంలో నిఘా ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో సూళ్లూరుపేట జిఆర్పి సిబ్బంది కే. శ్రీనివాసరావు, శివయ్య, శ్రావణ్, మహిళా కానిస్టేబుల్ రెడ్డమ్మతో పాటు సూళ్లూరుపేట ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా దోపిడీ ఘటనల్లో వారి ప్రమేయం వెలుగులోకి వచ్చింది.

నిందితుల వద్ద నుంచి పలు సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని రైల్వే కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడ్డాయి. నిందితులపై గతంలో తిరుపతి, రేణిగుంట, పొన్నేరి ప్రాంతాల్లో పలు దొంగతన కేసులతో పాటు హత్య కేసు కూడా నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రైల్వే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వ్యవస్థీకృతంగా దోపిడీలు చేస్తున్న ఈ ముఠాపై మరిన్ని కేసులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా రైల్వే పోలీసులు ప్రయాణికులకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, విలువైన వస్తువులను బహిరంగంగా ప్రదర్శించవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే జిఆర్పి లేదా ఆర్పిఎఫ్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.



# పోర్టు భూసేకరణ పరిహారం వివాదం

**- సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయాన్ని ఆశ్రయించిన పామంజి బాధితులు!**
**- 48 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 12 కుటుంబాల పేర్లు మాయం**
**- సానుకూలంగా స్పందించిన సూళ్లూరుపేట ఏవో శరత్ కుమార్;**
**- మూడు రోజుల్లో కలెక్టర్‌నుకూడా కలుస్తాం అంటున్నా బాధితులు**



**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వాకాడు మండలంలో పోర్టు భూసేకరణ పరిహారం చుట్టూ నెలకొన్న వివాదం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గత 48 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమికి పరిహారం దక్కకుండా పోతుందనే ఆవేదనతో, న్యాయం కోసం బాధితులు పోరాటాన్ని ఉధృతం చేశారు. వాకాడు తహసిల్దార్ కార్యాలయంలో ఆశించిన స్పందన లభించకపోవడంతో, బాధితులంతా కలిసి గురువారం సూళ్లూరుపేటలోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కార్యాలయాన్ని ఆశ్రయించారు.

**ఏళ్ల కష్టం, సాంకేతికత తెచ్చిన నష్టం**
వాకాడు మండలం పామంజి గ్రామానికి చెందిన 17 కుటుంబాలు గత 48 ఏళ్లుగా 25 ఎకరాల డీకేటీ భూమిని నమ్ముకుని జీవిస్తున్నాయి. నాడు తమ వద్ద ఉన్న జీవాలను అమ్ముకుని, ప్రభుత్వానికి శిస్తులు కట్టి, రక్తాన్ని చెమటగా మార్చి ఈ భూమిని సాగు యోగ్యంగా మార్చుకున్నారు. అయితే, నాటి సాంకేతిక కారణాల వల్ల కేవలం ఐదుగురి పేరిట మాత్రమే పట్టాలు ఉండటం ఇప్పుడు మిగిలిన 12 కుటుంబాల పాలిట శాపంగా మారింది.
ప్రస్తుతం ఇక్కడ నౌకాశ్రయం (పోర్టు) ఏర్పాటు కానుండటంతో, భూములకు భారీగా పరిహారం దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పట్టాలు ఉన్న ఆ ఐదుగురి వారసులు ఇప్పుడు భూమి మొత్తం మాదే,నంటూ మొండికేస్తుండటం వివాదానికి కారణమైంది.


**నోటిఫికేషన్‌లో పేర్లు మాయం.కన్నీరు మున్నీరైన బాధితులు**
ప్రభుత్వ పోర్టు నోటిఫికేషన్‌లో మిగిలిన 12 కుటుంబాల పేర్లు మాయం కావడంతో బాధితులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. తరతరాలుగా నమ్ముకున్న భూమి పరాయిపాలవుతుంటే తట్టుకోలేక, న్యాయం కోసం వారు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. వాకాడు తహసిల్దార్ కార్యాలయం పరిధిలో సమస్య సద్దుమణగకపోవడంతో, బాధితులంతా నేరుగా సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయానికి తరలివచ్చారు.
మా జీవాలు అమ్మి, శిస్తులు కట్టి పెంచి పెద్ద చేసిన భూమి ఇది. ఈరోజు పోర్టు పరిహారం వచ్చేసరికి మమ్మల్ని రోడ్డున పడేస్తున్నారు.అంటూ బాధితులు ఆర్డీఓ కార్యాలయం వద్ద కన్నీటిపర్యంతమయ్యారు.
ఆర్డీఓ కార్యాలయంలో అర్జీ ఏవో శరత్ కుమార్ హామీ తమకు జరుగుతున్న ఘోర అన్యాయాన్ని వివరిస్తూ బాధితులు సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని (అర్జీ) సమర్పించారు. బాధితుల బాధను విన్న ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) శరత్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన బాధితులకు స్పష్టమైన హామీ ఇచ్చారు.
న్యాయం జరిగే వరకూ వదిలే ప్రసక్తే లేదు!
గత నాలుగు దశాబ్దాలుగా రక్తాన్ని చెమటగా మార్చి ఆ భూమిని కాపాడుకున్నాం. ఈరోజు కోట్ల రూపాల పరిహారం అనగానే మమ్మల్ని రోడ్డున పడేయాలని చూస్తున్నారు. ఆర్డీఓ కార్యాలయంలో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాం. ఒకవేళ ఇక్కడ కూడా మాకు న్యాయం జరగకపోతే,మరో మూడు రోజుల తర్వాత నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి మా బాధను చెప్పుకుంటాం. మాకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదు.

# కారోబార్ సునీల్‌పై దాడి ఘటన ఖండన
# నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు





**ఎల్కతుర్తి, మే 21 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సునీల్, గ్రామ పంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.
గ్రామపంచాయతీ పనుల నిమిత్తం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన సమయంలో తమ గ్రామానికి చెందిన పోశాల వినయ్, హనుమకొండకు చెందిన ధీరజ్‌లు తనను కులం పేరుతో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారని సునీల్ ఆరోపించారు. ఈ ఘటనపై సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 20-05-2026న ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.ఈ ఘటనను తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఎంపీడీవో కార్యాలయంలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగిపై దాడి జరగడం ఆందోళనకరమని సంఘ నాయకులు పేర్కొన్నారు.ఉద్యోగుల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బాధితుడు సునీల్‌కు న్యాయం చేయాలని, ఉద్యోగులు విధులు నిర్వర్తించే సమయంలో రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతర్ల సదానందం, భువనగిరి పోచయ్య, కుడితాడి రవీందర్, ఉదర కోటయ్య, బందెల మొగిలి, శ్రీరాముల రాజు, కట్కూరి శ్రీనివాస్, ఆరెపల్లి కుమారస్వామి, ఎం.డి హైమద్ భాషా, తామస్ రెడ్డి, నిమ్మల వెంకటరాములు, గొర్రె వెంకటేశ్వర్లు, గుజ్జల లక్ష్మణ్ కుమార్, మంద సునీల్ కుమార్, పోలు సారంగపాణి, మామిడి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన తూము శ్రీనివాస్ ముదిరాజ్



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 21;**
పిసిసి మెంబర్ తూము శ్రీనివాస్ ముదిరాజ్ తన కార్యాలయంలో దివంగత మాజీ భారతదేశ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా అభివృద్ధి కోసం పని చేశారని, దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చారని, పోలియో నిర్మూలన కోసం ప్రయత్నం చేశారని, దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడం కోసం ప్రయత్నం చేశారని, దేశ ప్రజల పేద ప్రజల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం కృషి చేశారని, భారత ప్రధానిగా తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకున్నారని, రాజీవ్ గాంధీ సేవలను భారతదేశంలోని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం జరిగింది.

# నేడు మాచర్లలో ప్రజాదర్బార్




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 21;**
పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించి, ఎమ్మెల్యే పరిష్కరిస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది.

# నెల్లూరు 4వ డివిజన్ లో వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**- పార్టీ జెండా ఆవిష్కరణతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం.**
**- మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్న ప్రజా ఆకాంక్ష నెరవేర పోతుంది.**





**నెల్లూరు, మే 21, జన సముద్రం జిల్లా ప్రతినిది.**
నెల్లూరు 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ సందాని,డివిజన్ నాయకులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.
అనంతరం లిపర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ జెండానుఆవిష్కరించి, కార్యకర్తల్లో నూతనోత్సాహన్ని నింపారు.
**ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ**
ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు.
ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, మోసాల పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి.ప్రజామద్దతులభించడంసంతోషకరమన్నారు.
ఈరోజు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ పార్టీతో కలిసి నడుస్తున్న ప్రతి కార్యకర్తకి. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.
అధికార పార్టీ వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే వారి పక్షాన నిలిచి న్యాయపోరాటం చేస్తామన్నారు.
ఈరోజు చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలక, కుట్రలకు ప్రజలు,ఆ పార్టీలను ఇళ్లకు సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.
కూటమి ప్రభుత్వ పాలనతో విసిగిపోయిన ప్రజలు..ఈరోజు మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారనితెలిపారు
మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని.ప్రజలువిశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.
ఈరోజు 4వడివిజన్ లో డివిజన్ ఇంచార్జ్ సందాని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.
ఈ ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇస్తున్న మద్దతుచూస్తుంటే,రాబోయే రోజుల్లో ప్రత్యేకంగా 4వ డివిజన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ అందిస్తారంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.
ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని,కూటమి పార్టీల నేతలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోనుపల్లి గ్రామంలో ఒక కోటి రూపాయల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద 7 ట్యాంకులను మరమ్మత్తులకు చర్యలు చేపట్టడం జరిగింది.







**- రాపూర్ మండలంలోని పలు గ్రామాలు వర్షాధార ప్రాంతాలు అయినందున మంచినీటి వసతికి, సాగునీటి వసతికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.**
**- క్షేత్రస్థాయిలో గ్రామంలో పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిక్షరించడమే ముఖ్య ఉద్దేశంతో పల్లె విక్షణం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.**
**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**
**- వెంకటగిరి నియోజకవర్గంలోని నెల్లూరు జిల్లాకు సంబంధించిన పలు మండలాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ వారు 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.**
**గోనుపల్లి గ్రామంలో 9 లక్షల 49 వేలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.**
**- శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ.**

**నెల్లూరు, మే 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
గురువారం రాపూరు మండలం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఈ రోజే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.
గురువారం పల్లె వీక్షణం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్థానిక శాసనసభ్యులు పురుగుల రామకృష్ణతో కలిసి వి బి జి ఆర్ ఏ ఎం జి పనులు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా సిసి రోడ్ల పరిశీలన, మంచినీటి సరఫరా నమూనాలను ప్రత్యేకంగా పరీక్షించి సంతృప్తి చెందారు. స్థానికులుతో ముచ్చటించి పంచాయతీ వారు చెత్తని సేకరిస్తున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోనుపల్లి లోని అంగన్వాడీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల లతో ముచ్చటించి వారి నుండి సమాధానాలు రాబట్టారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో ఛాంపియన్ రైతులను అభినందించి పలువురికి పి ఎమ్ డి ఎస్ యు.కిట్లను అందచేశారు. సచివాలయం సందర్శించి అక్కడ అందిస్తున్న సేవల గురించి ఆడిగితెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు.
అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తదుపరి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ స్థానికులు సూచించిన పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గోనుపల్లి గ్రామాన్ని 100% సిసి రోడ్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడీ ప్రైమరీ స్కూలు బాగా పనిచేస్తున్నదని ఆయన కొనియాడారు. మండలంలోని 7 చెరువులను కోటి రూపాయలు జలజీవిని మిషన్ కింద అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఘన వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రం పనితీరు బాగుందని అక్కడే ఫర్టిలైజర్స్ కూడా తయారు చేస్తున్నారన్నారు. కెమికల్ ఫ్రీ ఎరువులు ఉత్పత్తి అవుతున్నాయి అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసిన సిసి రోడ్డు నాణ్యత బాగుందని తెలిపారు. ప్రజల కోరికల మేరకు మరో 10 లక్షలు రూపాయలతో సిసి రోడ్ల ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు ఆమోదించారని వివరించారు.
స్థానిక శాసనసభ్యులు కురుగొండ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాపూరు మండలం గోనుపల్లి గ్రామానికి రావడం అభినందనీయమని తెలిపారు. గోనుపల్లి అభివృద్ధికి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమస్యలు వారు తదుపరి అవసరమైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారుఎం రానున్న కాలంలో అందరికీ సొంత గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ కింద పనులు చేపట్టడం జరిగిందని అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ 21 మంజూరు చేశారని అదేవిధంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వారి 20 కోట్లు వెరసి మొత్తం 40 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.
కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణతో కలిసి డిఆర్డిఏ తరఫున 49 మందికి 7 లక్షల 39 వేల రూపాయలు విలువచేసే సెల్ఫోన్లను సిబ్బందికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నాగ అనూష, డిపిఓ వసుమతి, డి ఆర్ డి ఎ నాగరాజుకుమారి, జిల్లా వైద్య శాఖ అధికారి సుజాత, మత్స్యశాఖ అధికారి శాంతి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి
## ఆధునిక భారతదేశ సాంకేతిక సారథి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి,ఎమ్మిగనూరు మే 22**
ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ35వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
**కాంగ్రెస్ నేత కాసిం వలీ మాట్లాడుతూ..**
భారత మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత దేశ రూపకర్త రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పిస్తున్నారు. ఢిల్లీలోని ఆయన సమాధి (వీర్ భూమి) వద్ద ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను, అందించిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు."
రాజీవ్ గాంధీ మరణం: 1991 మే 21న శ్రీపెరంబుదూర్‌లో జరిగిన ఒక దుర్ఘటనలో రాజీవ్ గాంధీ మరణించారు.
సాంకేతిక విప్లవం: భారతదేశంలో కంప్యూటర్లు, టెలికాం విప్లవానికి (పీసీలు, సెల్ ఫోన్లు)కు ఆయనే పునాది వేశారు.
ఓటు హక్కు వయస్సు: యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించడానికి ఓటు హక్కు వయస్సును 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత ఆయనదే.
పంచాయతీ రాజ్: స్థానిక సంస్థల బలోపేతానికి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారు.
రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజకీయ ప్రముఖులు, పార్టీల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.
ఆయన ఆశయాలను, దేశ ప్రగతికి ఆయన కన్న కలలను నెరవేర్చడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు... యువతఆయనమార్గంలోనడవాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు..
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు మరియు కార్యకర్తలు, ప్రజలు.